

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 94 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 15 - 05 - 2022 ) | పేజీలు : 13


# జనసేన కౌలు రైతు భరోసా యాత్ర - 3 విడత

## • ఉమ్మడి కర్నూలు జిల్లాలో 128 కుటుంబాలకు ఆర్థిక సాయం • ఒక్కో కుటుంబానికి రూ. లక్ష అందజేత

**జనస్వరం ( న్యూస్ )** : వ్యవసాయంలో వరుస నష్టాలుతో పేరుకుపోయిన అప్పుల కుప్పలు... ఉన్న పొలం అమ్ముకుని అదే పొలంలో కౌలు చేసిన దుస్థితి... వరి సాగు కలసిరాలేదని మిరప వేస్తే అదీ బెడిసికొట్టింది.. అప్పులు తీర్చేదారి కనబడక కుటుంబాన్ని పోషించలేని దిక్కుతోచని స్థితిలో భవిష్యత్తుపై భయంతో కౌలు రైతులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. ఎన్నికల ముందు రైతు ప్రభుత్వం, రైతుల్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పిన నేటి పాలకులు ఆ కుటుంబాలను కనీసం పలుకరించేందుకు, కూడా ముందుకు రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాల దైన్య స్థితిని తెలుసుకున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి కన్నీరు తుడిచేందుకు కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టారు. ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొదటి విడత కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా 128 కుటుంబాలకు రూ. లక్ష ఆర్థిక సాయం చేశారు. బలవన్మరణాలకు పాల్పడిన కాలు రైతు కుటుంటాల కన్నీరు తుడుస్తూ... ఆ అన్నదాతల కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ... దైర్యం నింపుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో కౌలు రైతు



భరోసా యాత్ర సాగింది. యాత్రలో భాగంగా ఆత్మహత్యకు పాల్పడిన నలుగురు కౌలు రైతు కుటుంబాలను పవన్ కళ్యాణ్ స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పలుకరించి చెక్కులను అందజేశారు. వారి పరిస్టితి విని చలించిపోయారు. పవన్ కళ్యాణ్ పలుకరించిన ఒక్కో కుటుంబానికి ఒక్కో దీన గాథ. పాణ్యం నియోజకవర్గానికి చెందిన కౌలు రైతు మేకల నాగసుబ్బారాయుడు రెండేళ్ల క్రితం వ్యవసాయంలో నష్టాలు వచ్చి, అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. వెంకటేశ్వరపురంలో ఆయన భార్య భూలక్ష్మిని పరామర్శించారు. రెండేళ్ల క్రితం తన భర్త ఆత్మహత్య చేసుకున్నారనీ, సాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగానని వాపోయారు. సుమారు 300 సార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినట్టు వివరించారు. అయినా ఫలితం లేదనీ, ఎలాంటి సాయం అందలేదని చెప్పారు. జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయంతో పాటు వారి బిడ్డల భవిష్యత్తుకు అండగా ఉంటామని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అనంతరం దీబగుంటకు చెందిన కౌలు రైతు దూదేకుల పండ్లాపురం చిన్న హుస్సేనీ కుటుంబానికి ఆర్థిక సాయం అందచేశారు. వ్యవసాయంలో అప్పులపాలు కావడంతో హుస్సేనీ ఏడాదిన్నర క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఐదు ఎకరాల్లో మిర్చి, ఐదు ఎకరాల్లో జొన్న సాగు చేయగా పంట నష్టం, గిట్టుబాటు దక్కక నష్టం వచ్చినట్టు హుస్సేనీ భార్య శ్యామిర్చీ వివరించారు. ఇంటి పెద్ద చనిపోయి దిక్కులేని పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి కనీసం పలుకరింపు కరువయ్యిందని వాపోయారు. అనంతరం సిరివెళ్లలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో 124 కుటుంబాలకు రూ. లక్ష చెక్కులను అందజేశారు.


పరిపాలన పై శ్రద్ధ పెట్టండి – ప్రచారాల పైన కాదు 5

గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేసిన జనసేన 7

కోవూరు నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ తవ్వకం 7

టీం పిడికిలి ఆధ్వర్యంలో జనసేన పోస్టర్లు ఆవిష్కరణ 8


## కౌలు రైతు భరోసా యాత్రతో తాడేపల్లి ప్యాలెస్‌లో టెన్షన్





- కౌలు రైతు భరోసా యాత్రతో తాడేపల్లి ప్యాలెస్‌లో టెన్షన్
- జనసేనకు వస్తున్న జనాదరణ చూసి వైసీపీ నేతలు వణికిపోతున్నారు
- వేల మంది కౌలు రైతుల ఆత్మహత్య ప్రభుత్వ వైఫల్యం కాదా?
- 2019 మీరు చీకటి పొత్తులు పెట్టుకోలేదా?
- రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ మాత్రమే పవర్ ఛేంజర్
- జగన్ రెడ్డి రాక్షస పాలన నుంచి విముక్తి కావాలంటే పవన్ కళ్యాణ్‌కి మద్దతివ్వాలి
- మంత్రి పదవి కోసం కారుమూరి ఎన్ని వందల కోట్లు ఇచ్చారు?
- జనసేన అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్

**ఆలూరు, (జనస్వరం)** : విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర దెబ్బకి తాడేపల్లి ప్యాలెస్ భయంతో వణికి పోతోందని పార్టీ అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వం అనేసరికి ప్యాంట్లు తడిచిపోతున్నాయన్నారు. ఆయన కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలబడి భద్రత, భరోసా కల్పించే ప్రయత్నం చేస్తుంటే- వైసీపీ నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, అవాకులుచవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

మిగతా 6లో...

## నోటికొచ్చిన అబద్దాలు చెప్పడమే సి.బి.ఐ. దత్తపుత్రుడుకి తెలిసిన విద్య : నాదెండ్ల మనోహర్



**న్యూస్ ( జనస్వరం )** : జనసేన పిఏసి చైర్మెన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గడప గడపలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజల చేత ఛీత్కారాలు ఎదుర్కొంటున్న విషయం తెలిసి... పరిపాలన చేతగాని సి.బి.ఐ. దత్తపుత్రుడయిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో ఆందోళన మొదలైంది. నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్పడమే ఆయనకు తెలిసిన విద్య. పాదయాత్రలో ము ద్దు లు పెడుతూ నోటికొచ్చిన హామీలు గుప్పించి, మేనిఫెస్టోలో ఎడాపెడా చెప్పేసి తీరా వాటి గురించి అడిగితే కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నారు. ఇప్పుడేమో 95 శాతం హామీలు నెరవేర్చాను అని మరో పెద్ద అబద్ధం చెప్పారు. రాష్ట్రంలో మత్స్యకార భరోసాకు అర్హత ఉన్న కుటుంబాల్ని కూడా ఎందుకు పథకానికి దూరం చేశారో చెప్పాలి. 2021లో 1లక్ష 19వల మందికి ఇస్తున్నామని చెప్పారు. 2022లో ఆ సంఖ్య లక్షా 8 వేలకు తగ్గించిన మాట వాస్తవం కాదా? జీవో 217 ద్వారా మత్స్యకారులను చేపల చెరువులకు ఎందుకు దూరం పెట్టాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలి. మహాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ గారి పేరు పలికే అర్హత సి.బి.ఐ. దత్తపుత్రుడికి ఉందా అని అన్నారు.

మిగతా 4 లో...

## పతనమవుతున్న వ్యవస్థలకు ప్రత్యామ్నాయం జనసేన : నాగబాబు



**చిత్తూరు ( జనస్వరం )** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పతనమైపోతున్న వ్యవస్థలను కాపాడి సరైన దిశలో నడిపించాలి అంటే జనసేన పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయ మార్గమనే నిర్ణయానికి పజలు వచ్చినట్లు జనసేన పార్టీ పీ.ఏ.సీ. సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేసారు. చిత్తూరు జిల్లాకు చెందిన జనసైనికులు శ్రీరామ్ లోచన్, భానుప్రసాద్, విశ్వతేజ, గల్లా రూపేష్, జిల్లెల భాను ప్రసాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నాగబాబు గారిని ప్రత్యేకంగా కలిసారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలోని పలు సమస్యలను గురించి శ్రీరామ్ లోచన్ ఫొటో, వీడియో ప్రొజెక్టర్ ద్వారా నాగబాబు గారికి వివరించారు.

మిగతా 4 లో...

# వైసీపీ - ఇసుకతో దొంగాట

కాదేది కవితకి అనార్హం - శ్రీ శ్రీ
కాదేది ధ్వంసానికి అనర్హం, ఇది విధ్వంసం - బుద్ధి వచ్చిన సగటు ఆంధ్రుడు.




గొంతుని తడిపే నీరు ఏరులా పారుతుంటే, అప్పుడే పుట్టిన పసి బిడ్డలా మెత్తని ముద్దులాడే ఇసుక తేలాడుతుంటుంది. ఎండ తగలగానే బోసి నవ్వులు నవ్వుతూ బంగారు తల్లిలా మెరుస్తూ ఎంతో మంది ఇళ్ల కళని నెరవేరుస్తుంది ఆ ఇసుక. ఎంతో మందికి జీవనోపాధి కలిపించి, ఆ ఇంటిల్ల పాది ఆకలి తీరుస్తుంది అదే ఇసుక. అలాంటి ఇసుకతో ఆటలా? ఆ ఇసుకని అడ్డం పెట్టుకొని చేయకూడని నేరాలు అన్ని చేస్తారా?

గత టీడీపీ ప్రభుత్వంలో హనుమంతుడు లంకని మొత్తం తగలబెట్టి, సీత దేవి ఉంటున్న అశోక వనాన్ని మాత్రం వదిలేసినట్టు... అధికార మదంతో అడ్డు అదుపు లేకుండా దోచేయాల్సిందంతా దోచేసుకున్నారు టీడీపీ పార్టీ నేతలు. NGT- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు కూడా రాష్ట్రంలో జరిగిన అక్రమాలు గుర్తించి 100 కోట్ల జరిమానా కూడా విధించింది. ఇప్పటికైనా అర్ధం అయ్యుంటుంది టీడీపీ చేసిన అక్రమ ఇసుక మీద దోచిన సంపాదన. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అయితే, మాయలోకంలో మాయ చేసినట్టు... తీస్కుంటున్న నిర్ణయాలు నవ్విస్తుంటే, ఆ నిర్ణయాల వల్ల జరిగిన నష్టం శోక సంద్రంలో ముంచేస్తుంది. గద్దె ఎక్కడం లేటు ఇసుక తరలింపు ఆపేసింది ప్రభుత్వం. అసలే అమరావతిని అయోమయంలో పడేసి కూలీల జీవితాలని చిన్నాభిన్నం చేసేస్తే, ఇపుడెలారా భగవంతుడా అని ఆలోచించే సమయం ఇవ్వకుండానే మరింత క్షోభకి గురిచేసింది ఈ ప్రభుత్వం. భవన నిర్మాణ కార్మికులకి ఎన్ని దారులు ఉన్నా, పనిచేయడానికి ముడి సరుకు లేకపోతే ఎలా! ఇసుక లేక పనులు లేవు. కానీ ఇళ్ళు గడవాలి. పొట్టలో పేగులు అరిచే ఆర్తనాదాలు కన్నా సొంత ఇంటి మనుషుల పస్తుల కన్నీళ్లే ఇంకా బాధపెడ్తుంది. ఏ కూలి వాడి ఇంట్లో చూసినా ఆకలి కేకలే. ఏ గడప తొక్కిన చావు కన్నీల్లే దర్శనమిచ్చాయి. ఈ ఆకలి కేకలు చావుల అవతారం ఎత్తింది. ఆంధ్ర రాష్ట్రంలో కాటికాపరులకి వాళ్ళ పని ఒత్తిడి పెంచింది ఈ ఇసుక కొరత. ఈ ఇబ్బందులు ఎన్నాళ్లు భరించాలో తెలియక, వలస బాట పట్టారు కూలీలు. తెలియని ఊరులో ఉంటూ, సొంత బాష మాట్లాడలేని ప్రజల మధ్యలో, ఆలు గద్దల 4 మెతుకుల కోసం వాళ్ళు పడిన బాధ వర్ణనాతీతం. వలస పోయాక ఇల్లు వాకిలి ఉండదు, నచ్చిన మన ఊరి నలుగురు మనుషులు ఉండరు. చీకటి పడ్డాక అరుగు మీద కబుర్లు అసలే ఉండవు. ఎలా ఉన్నావు రా? అని పలకరించే నాధుడే కరువైయ్యాడు. ఎంత పేద కార్మికుడైనా వాడి ఊరికి మాత్రం రారాజే. కానీ వలస వెళితే మాత్రం పశువు కన్నా హీనంగా బతకతప్పలేదు. ఇంత ఘోర దుస్థితి తీసోచ్చింది ఈ ప్రభుత్వ నిర్ణయం. ఎన్ని నెలలు గడుస్తున్నా ఈ తిప్పలు తప్పలేదు. ఇసుక కొరతకు అంతం లేకుండాపోయింది. కార్మికులు రోడ్లపైకి వచ్చి ఎన్ని కేకలు వేస్తున్నా, ఏసి లో ఉండే నాయకుడికి ఎం వినపడ్తుందిలే. కనీసం చీమ కుట్టినట్టు కూడా అనిపించలేదు ప్రజలు గెలిపించిన ప్రజా ప్రతినిధులకి. వీళ్ళు మనల్ని ఉద్దరించేవారు. మన కర్మ.

కానీ ఈ కేకలు, ఆర్తనాదాలు వినాల్సిన వాళ్ళకి బాగా వినపడ్డాయి. రాష్ట్రంలో ఎవరు ప్రశ్నిస్తే పనులు అవుతాయో వాళ్ళకే నేరుగా విన్పడింది. బాధని మింగుకొని, గుండెని రాయ చేసుకొని, జరుగుతున్న శ్రామిక కష్ట దహనాన్ని బరువెక్కిన గుండెతో మొత్తాన్ని చూస్తున్నాడు పేదల నాయకుడు జనసేనాని. బూతల్లికి ఉన్న సహనం మరియు ఓపిక జనసేనానిది. ఈ గోరాలని తాళలేక సహనం ఓపిక రెండు నశించాయి. ఆకలి కేకలు, ఆత్మహత్యలు, వలసలు అన్నిటినీ తన దేహానికి పడిన కష్టాలుగా భావించి, ప్రభుత్వ నాయకులకి పీఠాలు కృంగదీయడానికి సిద్దమయ్యాడు జనసేనాని. Nov 3, 2019న సాగర తీరాన విశాఖలో లాంగ్ మార్చ్ కి పిలుపునిచ్చారు. అందరూ అంకునట్టే ఆయన అభిమానులు, కార్యకర్తలు తండోపతండాలుగా వస్తారని భావించారు. కానీ అందుకు బిన్నంగా, ఎవ్వరు ఊహించని విధంగా... భవన నిర్మాణ కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చారు. ఇతర పార్టీ సభలకి జన సమీకరణ కోసం మద్యం, డబ్బు పంచుతారు. కానీ ఈసారి దానికి భిన్నంగా, బాధ, ఆవేదన, కోపాలని గుండెలో నింపుకొని ఒక ఉప్పెనలా కదిలొచ్చారు భవన నిర్మాణ కార్మికులు. కనుచూపు మేర ఎటు చూసినా జన సంద్రోహమే. బహుశా దేనినే ఆవేదన సంద్రోహమ్ అంటారేమో. చితికిపోయిన జీవితాలకి అండగా ప్రజానాయకుడు జనసేనాని ఒక వైపు, ఓట్లు వేసి గెలిపించిన శత్రువు మరో వైపు. ఈ మధ్యలో జనసేనాని ధృడనిశ్చయంగా ఇస్తున్న భరోసా భవన నిర్మాణ కార్మికుల ఆశాజ్యోతిగా నిలిచింది. నిప్పుల కొలిమిలో ఆహుతి అవుతున్న జీవితాలకి, జనసేనాని భరోసా ఆ జీవితాలకి హాయినిచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొస్తుందని అనుకుంటే పొరపాటే.

ఉచితంగా అందుబాటులో ఉండాల్సిన ఇసుకని ఆపేసి, కృత్రిమ కొరత సృష్టించి, ప్రజలకి ఇసుకని దూరం చేశారు. కృత్రిమ కొరత వలన చాలా మంది క్వారీలో పిక్క నుండి దొరికే ఎం సాండ్/ రోబస్ట్ సాండ్ని వాడడం మొదలు పెట్టారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి బాగా నేర్పరి తనం ఉన్న పని ప్రతీ దాంట్లో కమిషన్లు దోచేయడం. ఇప్పుడు క్వారీ వాళ్ళతో బేరాలు ఆడేసుకొని, టిడీపీ హయాంలో ఎక్కడా తీసిపోని విధంగా దొరికినంత దోచేశారు ప్రస్తుత అధికార పార్టీ నేతలు. ఎం మిగిల్చింది ఈ ఇసుక కొరత? కార్మికుల ఇళ్లల్లో చావులు, మట్టిలో కలిసిన భౌతిక దేహాలు, స్వర్గానికి చేరిన ఆత్మలు, రొచ్చు రాజకీయ నాయకుల కూర్చుకున్న ఆస్తులు తప్ప? సిగ్గుకి ఉండాల్సిన కాస్త మొలతాడుని కూడా విప్పేసారు.

## ఎడిటోరియల్

అధికార పార్టీ వారు ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉంచాలని "ఇసుక వారోత్సవాలు" అని మొదలుపెట్టారు. కృత్రిమ కొరత సృష్టించింది వీళ్ళే, ప్రజలకి ఇసుకని దూరం చేసింది వీళ్ళే, ఇప్పుడు కూడా "ఇసుక వారోత్సవాలు" పేరుతో వీళ్ళే ఏదో ప్రజలకి అందిస్తున్నట్టు సువర్ణ గీతాలు ఆలపిస్తునారు. ఆ ఇసుక కోసం యార్డులు, రీచ్లు, ఆన్లైన్ చలానా అంటూ ప్రజలని గందరగోళంలో పడేసి, ప్రజల శక్తిని, సమయాన్ని ఫ్రూటీ జ్యూస్లో స్ట్రా పెట్టి పీల్చినట్టు పీల్చేసింది ఈ ప్రభుత్వం. ప్రభుత్వ నిర్ణయాలు తప్పుల మీద తప్పులు చేస్తూ,ఆ తప్పుని కప్పిపుచ్చడానికి మరో తప్పు చేస్తూ, వైసీపీకి ఓట్ వేసి తప్పు చేశామన్న స్థితికి ప్రజలని దిగజార్చింది అధికార ప్రభుత్వం. నెలలో రోజులు 1 నుండి 30 వరకు పరుగులు పెడ్తున్నాయి, సంవత్సరంలో ఋతువులు నేను ముందంటే నేను ముందు అంటూ పోటీ పడుతున్నాయి. ఎన్ని సంవత్సరాలు గడిచినా ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదు. జనసేనాని దయతో కొంతయినా ఉపశమనం దొరికింది.

ఎం చేసాడు జనసేనాని? ఒక్క లాంగ్ మార్చ్ తో...

- కార్మికుల ఆకలి కేకలకి ముగింపు పలికాడు
- చావు ఒక్కటే మార్గం అని కృంగిపోయిన కార్మికులకి ఒక బంగారు బాట వేసి చూపించాడు
- వ్యాపారాలు కోల్పోయిన వ్యాపారస్తులకి తిరిగి గుండెల నిండా భరోసా నింపాడు
- పుస్తెలు తాకట్టు పెట్టి జీవనం సాగిస్తున్న అక్క చెల్లమ్మలకి తిరిగి చిరునవ్వులు పంచాడు
- పనులు లేక, ఇళ్ళు గడవక, స్కూల్ కి దూరమైన పిల్లలకు మళ్ళీ స్కూల్ బ్యాగ్ తగిలించాడు
- వలసలుపోయిన తోటి ఆంధ్రులకి, తిరుగు ప్రయాణానికి చేయి అందించాడు

ఇలా ఇంకెన్నో... చూడనవి ఇంకెన్నో... వినలేనివి మరెన్నో.

బుద్ధి తెచ్చుకున్న ప్రజలు ఈసారైనా సమాజంలో జరిగిన అన్యాయాలకు వెన్నుముక్కలా నిలబడిన జనసేనానికి అండగా నిలుస్తారో? లేదా మందు డబ్బుకి అమ్ముడుపోయి మళ్ళీ ఆ కష్టాన్ని మరో 5 ఏండ్లు మోస్తారో వేచి చూడాలి.

#Written By
ట్విట్టర్ ఐడి : @TeamV_2021

# మహిళలకు రక్షణ కల్పించాలని కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసిన గుంతకల్ జనసేన నాయకులు



**గుంతకల్ ( జనస్వరం )** : గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడులకు పాల్పడుతున్న నిందితులను వెంటనే శిక్షించాలని కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసిన జనసేన నాయకులు, జనసైనికులు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వరుస లైంగిక దాడులు, అత్యాచారాలకు ప్రధాన కారణం వైసిపి నాయకుల నిర్లక్ష్య వైఖరే అని ఖండించారు. ఎన్నో సందర్భాల్లో వైసిపి నాయకులు 'గన్ కంటే ముందు జగన్అన్న' వస్తాడు అని దిశ చట్టం తో మహిళల భద్రత కల్పిస్తామన్న ప్రభుత్వం వారు ఆ చట్టం ప్రకారం 21 రోజుల్లో ఇంతవరకు ఏ ఒక్కరికి కూడా శిక్షపడేలా చేయలేదు. ఈ మధ్యకాలంలో సీఎం కార్యాలయం కూతవేటు దూరంలో, విజయవాడ మానసిక రోగి, వేంపల్లి రైల్వే స్టేషన్, గోరంట్ల సామూహిక అత్యాచార ఘటనలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని వైసిపి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇకపై పోలీసులే పెద్ద మనసు చేసుకొని ఇలాంటి అత్యాచార ఘటనలు పునరావృతం కాకుండా పెద్ద ఎత్తున నిఘా పెట్టి సుమోటోగా కేసు స్వీకరించాలని విన్నవించారు. అలాగే రాబోయే రోజుల్లో జనసేన పార్టీ మహిళల రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేయబోతోందని, మహిళలు జాగ్రత్తగా బయటకు వెళ్లేటప్పుడు పెప్పర్ స్ప్రే లాంటి వస్తువులు కూడా పెట్టుకుని వెళ్లాలని, అవసరమైతే కాళికాదేవిలా తిరిగి ఎదురుదాడి చేయాలని వీరమహిళలకు సూచన చేశారు. వైసిపి ప్రభుత్వం ఆడబిడ్డలను ఎలాగో కాపాడలేదు. కాబట్టి మన బిడ్డలను మానవ మృగాళ్ల బారిన పడకుండా మనమే (తల్లిదండ్రులే) కంటికి రెప్పలా కాపాడుకోవాలని సదా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండి శేఖర్, సుబ్బయ్య, పాండు కుమార్, దాదు జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ నిస్వార్ధ జనసైనికులు పామయ్య, మంజునాథ్, రమేష్ రాజ్, కొనకొండ్ల శివ, హెన్రీ పాల్, రవితేజ, ఆటో రామకృష్ణ, అమర్నాథ్, జాన్, శివ, తిమ్మాపురం శివ, కాజా, దాదా, సూరి, మధు, శీనా, ఆటో పాండు, కసాపురం వంశీ, నంద రవితేజ, ముత్తు, మంజు, తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతు కుటుంబానికి ఆర్థిక సాయం



**అనంతపురం ( జనస్వరం )** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండలానికి చెందిన ఒక సాధారణ పేద రైతు గాజుల గంగప్ప వారం రోజుల క్రితం హఠాత్తుగా మరణించడం జరిగింది. కటిక పేదరికంతో మగ్గుతున్న కుటుంబాన్ని జనసేన నాయకులూ తుపాకుల భాస్కర్ ఆధ్వర్యంలో పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం గంగప్ప కుటుంబ సభ్యులకు అందించి వారికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, కిరీటి కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవల్ ఛాంపియన్ కు ఆర్థిక సహాయం



**విజయనగరం ( జనస్వరం )** : పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం, గాదెలవలస గ్రామానికి చెందిన అంపిల్లి లక్ష్మణ్ అనే అథ్లెట్, స్టేట్ లెవెల్ చాంపియన్ తన NIS కోర్స్ నిమిత్తం జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి మరియు మండల జనసైనికులు శివ, రమేష్, సత్య, NRI వినోద్, సూర్య, వాసు తదితరులందరూకలసి 15000/- ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుంటుందని అన్నారు. ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు.


# మైనింగ్ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు

**అరకు ( జనస్వరం )** : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం వాలసి పంచాయతీ రాళ్ళగడ మరియు నిమ్మలపాడు ప్రాంతంలో పర్యటించిన జనసేన నాయకులు. మైనింగ్ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న పీసా చట్టాన్ని మరియు సమత తీర్పును వ్యతిరేకంగా మైనింగ్ మాఫియా మైనింగ్ తీస్తున్నారు. సమత తీర్పు ప్రకారంగా 5వ షెడ్యూల్ ప్రకారముగా (ఏపీఎండీసీ) వారు అక్కడున్న ప్రజలను మరియు మౌలిక ఆర్థిక విషయాలను వ్యవసాయం సేసి జీవించిన వారిని ఏ మాత్రం నష్టపరిహారం గానీ సమత జడ్జిమెంట్ తీర్పు వచ్చిన విధంగా అక్కడున్న మైనింగ్ జరగడం లేదు. వీరికి న్యాయం చేయవలసిన గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్టీ కమిషన్ ఛైర్మన్ మరియు ఎమ్మెల్యే ఎంపీలు ప్రజాప్రతినిధుల మీద ఉన్నదన్నారు. అధికార పార్టీలో ఉండి గొప్పలు చెప్పుకోవడం కాదు వాస్తవాలు తెలుసుకొని భారత రాజ్యాంగం పరంగా 5వ షెడ్యూల్లో ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత వీరిపై ఉన్నదని జనసేన పార్టీ తరుపున తెలియజేస్తున్నామన్నారు. 5వ షెడ్యూల్లో ఉన్న హక్కులను కాలరాస్తున్న (ఏపీఎండీసీ) మరియు దాని వెనక ఉన్న మైనింగ్ మాఫియా వారిపై పోరాటానికి జనసేన పార్టీ సిద్ధముగా ఉన్నదన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ మురళి మాట్లాడుతూ 112.. సంపూర్ణ నిషేధం ఏది లేనిపక్షంలో 298. అధికరణం కింద 5వ షెడ్యూల్ ప్రాంతంలో పర్యావరణ పునరుద్ధరణ నిర్వాణ పరిశ్రమ ఉండే ప్రాంతంలో రోడ్డు కమ్యూనికేషన్ సదుపాయాలు మరియు గిరిజనులకు శుభ్రమైన నీటి సరఫర, ప్రాథమిక సెకండరీ విద్యను ఉచితంగా అందించేందుకు పాఠశాలల ఏర్పాట్లు చేయాలని కోరారు. గిరిజనుల ఉద్యోగావకాశాలను పంచేందుకు వృత్తి శిక్షణకు సదుపాయాలు. తమ సంస్థ/ ఫ్యాక్టరీలో గిరిజనులకు వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించాలన్నారు.



షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులకు ఉచితమైన వైద్య సదుపాయం, చికిత్స అందించేందుకు ఆస్పత్రులు శిబిరాలు ఏర్పాటు చెయ్యాలి. పరిశుద్ధ నిర్వహణ షెడ్యూల్ ప్రాంతంలోని నిర్దిష్ట ప్రదేశాలలో గిరిజనులకు గృహ నిర్వహణం ఆయా సమస్త/ పరిశ్రమల వార్షిక బడ్జెట్ లో పై పనులకు అయ్యే వ్యయం అంతర్భాగంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అనంతగిరి మండలం వీర మహిళ రత్న ప్రియ, మండల నాయకులు మంగళ పంచాయతీ మాజీ సర్పంచ్ ధర్మన్న ఎస్ తిరుపతి, సుబ్బరాజు, చంపి సోమన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



**విజయనగరం ( జనస్వరం )** : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర సోమవారం నాడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబుపాలూరి ఆధ్వర్యంలో జనసేన నాయకులతో కలెక్టర్ గారికి కలిసి అక్రమ ఇసుక మాఫియా గురించి మరియు JP Powers అనే సంస్థ చేస్తున్న అక్రమ ఇసుక తరలింపు గురించి తెలియజేయాలనే ఉద్దేశంతో వెళ్లిన జనసేన నాయకులను అక్రమంగా 147, 353 సెక్షన్స్ మీద పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అక్రమ అరెస్ట్ గురించి తెలుసుకొని పార్వతీపురం జనసేన పార్టీ ఆఫీస్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మరియు జిల్లా నాయకులు, లీగల్ సెల్ టీం రావడం జరిగింది. అరెస్ట్ అయిన బాబు పాలూరు మరియు నాయకులతో మాట్లాడి అక్కడ జరిగిన విషయాలు అన్ని కనుక్కొని నేరుగా జిల్లా కలెక్టర్ గారిని మరియు SP గారిని కలిసి జరుగుతున్న ఇసుక అక్రమాలు గురించి సాక్ష్యాలతో కలెక్టర్ ముందు ఉంచడం జరిగింది. స్పందించిన కలెక్టర్ గారు ఒక కమిటీ వేసి విచారణ చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గ నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం

**నూజివీడు, (జనస్వరం)** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో నూజివీడు నియోజకవర్గ వలసపల్లి గ్రామంలో జనసైనికుడు గోపి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు గునుకుల శశితేజ వారి కుటుంబాన్ని పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం 12,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అలాగే మీకు ఎటువంటి కష్టం వచ్చిన జనసేనపార్టీ మీకు తోడుగా ఉంటుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, మండల అధ్యక్షుడు అబ్బూరి రవికిరణ్, మండల నాయకులు కుమ్మకురు సురేష్, పల్లి రాజు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

## ప్రజాస్వామ్యం - యువత - రాజకీయాలు




ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయ పార్టీలు ప్రముఖ పాత్ర పోషిస్తుంటాయి. ఒక్కో రాజకీయ పార్టీకి కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కొరకు తమ జెండా, అజెండాలతో ఎన్నికల బరిలో నిలబడి గెలిచి రాష్ట్రాభివృద్ధికి రథసారధులుగా ప్రగతి పథంలో నడిపించే వారధులుగా ఉండాలి. కానీ నేటి రాజకీయాల్లో అవే కొదువ. వారసత్వ రాజకీయాలు, ప్రలోభ రాజకీయాలకు ధీటుగా సామాన్యుల రాజకీయాలు చేసేలా కొత్త శకానికి నాంది పలికింది 'జనసేన పార్టీ'. రాజకీయ పార్టీ మనుగడ సాగించాలంటే ప్రజల ఆదరణతో పాటు చిత్త శుద్ధితో పార్టీ అభివృద్ధికి పాటుపడే పార్టీ కార్యకర్తలు ఉండటం ముఖ్యం. జనసేన పార్టీకి ముఖ్య బలం నిస్వార్థ కార్యకర్తలు ఉండటం. సాధారణంగా రాజకీయాల్లో పేరు ప్రఖ్యాతులు, అర్థ బలం, అంగ బలం ఉన్నవాళ్లే అధికం. జనసేన విషయానికి వస్తే పార్టీ అధినేత, సినీ రంగాన పేరున్న కథానాయకుడు అవడం ఇతర ఏ రాజకీయ పార్టీకి లేని అదనపు అర్హత కోట్ల మందికి అభిమాన పాత్రుడు అవడం ఒక విధంగా ప్లస్ ఒక విధంగా మైనస్. చాలా మంది నేటికి రాజకీయాన్ని వేరుగా, అభిమానాన్ని వేరుగా చూడకపోవటం ఒకింత బాధ కలిగించే విషయం. సినిమా రంగానికి చెందిన ప్రముఖ కథానాయకుడిగా ఆయన మీద అపారమైన ప్రేమను చూపించగలిగే అభిమానం పదిలం. కానీ ఆయనకు వ్యవస్థల పట్ల ఉన్న సామాజిక స్పృహ, ఆలోచనలు, ఆశయాలు వీటిని గుర్తించలేని గుడ్డితనం మీద దురభిమానాల పొరలు కమ్ముకొని ఉన్నాయి.

పార్టీ ఆవిర్భావం నుండి ఏ కార్యక్రమం తలపెట్టినా అది జనం కోసం, సమస్యల కోసం పోరాటమే. ఎన్నికల్లో ఓడినా ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకోవటం అంత సులువు కాలేదు. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కట్టుకున్నట్లు ఒక్కో పోరాటం ఒక్కో సమస్యను జనం దృష్టితో చూసి అదే దృక్పథంతో పోరాడుతుంది అనే నమ్మకం మెల్లిగా సాధించింది. స్థానం లేదు అనుకొనే స్థితి నుంచి స్థిరంగా నిలకడగా జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకుంది. ఉడుకు నెత్తురు పారే యువత ఉక్కు సంకల్పంలా తోడయ్యారు. జనానికి కష్టం వస్తే జనసేవ అంటూ సాయం చేశారు. అధినేత నడుస్తున్న దారిని విశాలం చేస్తూ నడక సాగిస్తున్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. మార్పు రావాలని అధినేత కోరుకుంటే తొలి అడుగులు వేసి సినిమాలను వినోదంగానే చూస్తూ రాజకీయం చేసే యువ జనసైనికులుగా, వీర మహిళలుగా సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. ఈ తరంలో రాజకీయాధికారం సామాన్యులదే అనే దిశగా ప్రయాణం చేస్తున్నారు. 2018 నాటి ప్రజాపోరాటయాత్ర నుండి నేటి కౌలు రైతు భరోసా యాత్ర వరకూ జనసేన ఎపుడూ ప్రజాపక్షమే అని ఋజువు చేస్తున్నది.

లక్ష్యం ఉంటేనే గమ్యం చేరుకోగలం. గమ్యం చేరాలి అంటే చేయి చేయి కలపాలి సంకల్పానికి ఊపిరి పోయాలి. అడుగులన్నీ కలిస్తేనే దూరాన్ని దాటగలం. అభిమానం అడ్డుగోడగా మారి ఆశయాన్ని అడుగు వేయనీయకుండా అడ్డుపడకూడదు. అవరోధాలను దాటుకుంటూ గెలుపు వైపు మన ప్రయాణం సాగాలి.

**- టీమ్ నారీస్వరం**

## పతనమవుతున్న వ్యవస్థలకు ప్రత్యామ్నాయం జనసేన : నాగబాబు

**మొదటి పేజీ తరువాయి**

చిత్తూరు జిల్లాకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పుణ్యక్షేత్రం ఉన్న ప్రాంతంగా గొప్ప పేరు మినహా సమస్యల విషయంలో అత్యంత దారుణమైన స్థితిలో చిత్తూరు జిల్లా పరిసరాలు ఉన్నట్లు నాగబాబు గారి దృష్టికి తీసుకు వచ్చారు. చిత్తూరు జిల్లాకు తలమానికమైన చక్కెర కర్మాగారం మూసివేత, విజయా డైరీపై నిర్లక్ష్య ధోరణి చిత్తూరు జిల్లా దైన్య స్థితికి నిదర్శనమని పేర్కొన్నారు. అంతరాష్ట్రాలకు అనుసంధానం అయ్యే రవాణా వ్యవస్థ, నీటి వనరులు, వాయు మార్గం ఉండి కూడా అభివృద్ధిలో వెనుకటడిన చిత్తూరును అభివృద్ధి చేసే బాధ్యత జనసేన పార్టీ తీసుకోవాలని నాగబాబు గారిని కోరారు. ముఖ్యంగా వందేళ్లకు పైగా జిల్లా కేంద్రంగా వ్యవహరింప బడుతున్న చిత్తూరులో విద్యా వైద్యం, వృత్తి నైపుణ్య కేంద్రాలు, పేరు గల విద్యా సంస్థల స్థాపనకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పాదన సంగతి గాలికొదిలేసి ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారని అన్నారు. రహదారుల పరిస్థితి మరీ దారుణమని, నడకదారి నయమనే స్థితిలో రహదారులు ఉన్నట్లు తెలిపారు. రాయలసీమ మొత్తంలో పచ్చని పంటలు, పర్యాటకం, ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న చిత్తూరును నిర్లక్ష్యం చేస్తే పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా నాయకుల సమస్యలకు స్పందించిన నాగబాబు గారు మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేస్తే విచ్ఛిన్నం అవుతున్న వ్యవస్థలు, మూత పడుతున్న పరిశ్రమలు, కుంగిపోతోన్న రహదారులు కాపాడుకోవచ్చని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో జనసేన పార్టీని గెలిపించుకోవడం తప్ప ప్రత్యామ్నాయం లేదని చెప్పారు.

## నోటికొచ్చిన అబద్దాలు చెప్పడమే సి.బి.ఐ. దత్తపుత్రుడుకి తెలిసిన విద్య : నాదెండ్ల మనోహర్

**మొదటి పేజీ తరువాయి**

ఆయన దానం చేసిన ఆస్తులను, భూములను వైసీపీ వాళ్ళు కబ్జాలు చేస్తున్న విషయం జగన్ రెడ్డికి తెలియదా? ఎం.ఎస్.ఎన్. ఛారిటీస్ కి సంబంధించిన భూమి తీసేసుకొని వైసీపీ జిల్లా పార్టీ ఆఫీస్, నిర్మించడానికి సిద్ధమైనవాళ్ళా ఆ మహాదాత గురించి చెప్పేది. వైసీపీలో మేనిఫెస్టోలో చెప్పిన మద్య నిషేధం ఎక్కడ అమలవుతుందో చెప్పాలి. ఊరూరా మద్యం ఏరులై పారుతోంది. ప్రతి యేటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగ యువతను మభ్యపెట్టారు. ఈ మూడేళ్లలో ఇచ్చింది ఒక క్యాలెండర్... అదీ అరకొర ఉద్యోగాలు. వాటికి ఇప్పటికీ నోటిఫికేషన్లు లేవు. ప్రభుత్వ ఉద్యోగులకు సి.పి.ఎస్. రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకొస్తామని మాట తప్పారు. అవగాహన లేక ఆ హామీ ఇచ్చామని సకల శాఖల మంత్రితో చెప్పించి మోసం చేసిన విషయాన్ని ఒప్పుకొన్నారు. ఆత్మహత్య చేసుకొన్న రైతులు, కౌలు రైతుల కుటుంబాలకు రూ.7 లక్షలు ఇస్తామని చెప్పి... వాటీని ఎగ్గొట్టే పనిలో ఉన్నారు. వైసీపీ దారుణ పాలన చూసే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు కూడా మూసేసుకొని పారిశ్రామికవేత్తలు పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారు. విద్యుత్ సంక్షోభం, రోడ్ల దుస్థితి కళ్ళెదుట కనిపిస్తున్నాయి. ఈ విషయాల గురించి ప్రజలు నిలదీస్తుంటే జగన్ రెడ్డి సమాధానం చెప్పుకోలేని స్థితిలోకి వెళ్ళిపోయారు. మరో వైపు ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను మా పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తుంటే వైసీపీ నేతల్లో ఆందోళన మొదలైంది. సి.బి.ఐ. దత్తపుత్రుడు, ఆయన అనుచరులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. చేతనైతే బాధల్లో ఉన్న రైతాంగం కన్నీరు తుడవండి. సి.పి.ఎస్. రద్దు చేయండి. పెట్టుబడులు తీసుకురండి... పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి. అర్థంపర్థంలేని విమర్శలు కట్టిపెట్టకపోతే ప్రజలే బలంగా సమాధానం చెబుతారన్నారు.

## డుంబ్రిగుడా మండలంలో జనసేనపార్టీలోకి భారీగా చేరికలు

**అరకు (జనస్వరం)** : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం డుంబ్రిగుడా మండలం గసభ పంచాయితీలోని 20 మంది యువకులు జనసేనపార్టీలోకి చేరారు. అంజోడా సిల్క్ పారంలో ఈ రోజు జనసేనపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. డుంబ్రిగుడా మండలాధ్యక్షుడు కొన్నేడి చిన్నారావు ఆధ్వర్యంలో అలాగే అరకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుల కొన్నేడి లక్ష్మణ్ రావు, మాదాల శ్రీరాములు, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, ముత్తెమ్ ప్రసాద్, సోబోయి రాజు, సంతోష్ సింగ్ సమక్షంలో జనసేనపార్టీలోకి చేరారు. జనసేనపార్టీ అధినేత ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి యువత జనసేనపార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా ఉంది. రోజుకో మాన భంగం, రేప్ లు జరుగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదు. అందుకే గిరిజన పల్లెల్లో నుంచి యువత భారీగా జనసేనపార్టీలోకి చేరికలకు మొగ్గుచూపుతున్నారు. రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ క్షేత్రస్థాయిలో



పార్టీ బలోపేతంలో భాగంగా భారీగా చేరికలు జరుగుతున్నాయి. రానున్న రోజుల్లో YSRCP, TDP కార్యకర్తలు భారీగా పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. గసభ పంచాయితీ నుండి వంతల బాలాజీ, పాంగి సోమేశ్ కుమార్, పాంగి పవన్ కుమార్, ప్రశాంత్, లొలిత్, సుబ్బారావు, సంజయ్, బుజ్జి బాబు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిరివెళ్లలో జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభం

**శిరివెళ్ల, (జనస్వరం)** : నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా శిరివెళ్ల మండలంలో నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ మధుసూదన్ మంగళవారం ప్రారంభించారు. మధుసూదన్ జనసేన పార్టీ కార్యాలయం సొంత నిధులతో నిర్మించగా ఈ కార్యాలయాన్ని రాష్ట్ర జనసేన పార్టీ నేత రిబ్బన్ కటింగ్ చేసి బొలిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముందే సిరివెళ్ల మెట్ట నుండి కార్యాలయం వరకు జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజలలో భారీ ఆదరణ పొందుతుందని ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వంతో పోరాడుతున్న మన పార్టీకి ప్రజలు మద్దతు పలుకుతున్నారని మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో



పార్టీ పిలుపు అందుకుని ప్రజా సమస్యలపై పోరాటం కోసం మేము నిరంతరం కృషి చేస్తామన్నారు. సిరివెళ్లలో నిర్మించిన ఈ కార్యాలయం నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.

## డ్రైనేజీ సమస్య తక్షణ పరిష్కారం చేయాలి - అరకు జనసైనికులు



**అరకు ( జనస్వరం )** : అరకు నియోజకవర్గం పర్యాటక కేంద్రమైన టౌన్ షిప్ మరియు శరభ గూడ వీధి కంతబొంసు, గూడాసి కాలనీ, కొండ వీధి, ఆదివాసి కాలనీ తదితర వీధిలో డ్రైనేజ్ సమస్య వల్ల అపరిశుభ్రం ఏర్పడడం వల్ల వీధిలో ఉన్న ప్రజలకు మలేరియా డెంగ్యూ తదితర వ్యాధులతో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంటుందని జనసేన నాయకులు అన్నారు. టౌన్ షిప్ పరిధిలో పంచాయతీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ నిండా అక్కడక్కడ చెత్తాచెదారంలతో డ్రైనేజ్ అంతా నిండిపోయి ఉన్నదని, దీనివల్ల వర్షాలు పడినప్పుడల్లా నీటి నిల్వ ఉండిపోవడం జరుగుతుందని గిరిజనులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా, జనసేన అరుకు డుంబ్రిగుడ మండల అధ్యక్షులు అల్లంగి రామకృష్ణ కొన్నేడిచిన్నారావు, కిలో రాజా భారత్ తదితరులు శరబ గూడ వీధలో పర్యటించారు. అనంతరం డ్రైనేజ్ ని పరిశీలించడం జరిగినది. ఈ సమస్య పట్ల సంబంధిత పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ సమస్య ఏర్పడిందని మండల ఎంపీడీవో గారికి జనసేన బృందం తక్షణమే పరిష్కారం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## జనసేన రైతుభరోసా యాత్రకు మద్దతుగా రైతులకు అవగాహన



**విజయనగరం ( జనస్వరం )** : జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన జనసేన రైతు భరోసా యాత్రకు మద్దతుగా విజయనగరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం, గంటస్థంభం వద్ద కూరాకుల రైతులకు, పవన్ కళ్యాణ్ చనిపోయిన కౌలురైతులకు మూడువేలమందికి ఒక్కొక్కరికి లక్ష చప్పున ముప్పై కోట్లు ఇస్తున్నారని జనసేన పార్టీ సీనియర్ నాయకులు వంక నరసింగరావు, దంతులూరి రామచంద్ర రాజు కూరాకుల రైతులకు వివరించారు. అనంతరం టీం పిడికిలి వారు అందించిన గోడ పత్రికలను జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), ఎర్నాగుల చక్రవర్తి గంటస్థంభం, మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో అంటించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు లోపింటి కళ్యాణ్, చెల్లూరి ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

మీ ఏరియాలో లేదా మీరు చేసిన ఏవైనా కార్యక్రమాలు జనస్వరం న్యూస్ నందు బాహ్య ప్రపంచానికి తెలియజేయాలి అనుకుంటున్నారా? అయితే మా వాట్సప్ నెంబర్ 9642067900 కు న్యూస్ పంపగలరు.

# పరిపాలన పై శ్రద్ధ పెట్టండి – ప్రచారాల పైన కాదు

## - తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్




**తిరుపతి**, **(జనస్వరం)** : రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను, సమస్యలను పక్కనబెట్టి పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తే మెప్పులు పొందగలమని అనుకుంటున్నారు. మీ జీవితంలో మీ సొంత డబ్బులు ముప్పై కోట్ల రూపాయలు ప్రజల కోసం ఖర్చు పెట్టగలరా? అని తిరుపతి ఇంఛార్జ్ కిరణ్ రాయల్ వైసీపీ నాయకులను ప్రశ్నినించారు. కౌలు రైతులకు ముప్పై కోట్ల రూపాయలు సొంత డబ్బులు జనసేన అధినేత మా పవన్ కళ్యాణ్ ఇవ్వడం చూసి మాకు ఎక్కడ మంచి పేరు వస్తుందో అని ఓర్వలేక మాపై విమర్శలా? మీ 151 మంది ఎమ్మెల్యేలు కానీ మంత్రులు కానీ ఒక్క రూపాయి అయినా కరోనా కష్టకాలంలో కానీ, ఆత్మహత్య చేసుకున్న రైతులకు కానీ ఇచ్చారా పోనీ మీరు మీ జీవితంలో ముప్పై కోట్ల రూపాయలు ఇవ్వగలరా, మీరు కూడా మాట్లాడటం సిగ్గుచేటు, చనిపోయిన కౌలు రైతుకు లక్షల రూపాయలు పరిహారం పవన్ కళ్యాణ్ చెల్లిస్తున్నారని అన్నారు. కౌలు రైతులకు పరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యింది. పవన్ కళ్యాణ్ బయటకు వస్తే మంత్రులు అంతా భయ పడుతున్నారు. పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే మంత్రులను వీధుల్లో తిరగనీయకుండా చేస్తాం, పొత్తులపై నిన్న వైసీపీ మంత్రులు చేసిన విమర్శలకు జవాబుగా జనసేన తిరుపతి ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ మీట్ నిర్వహించి వైసిపి మంత్రులకు ఘాటుగా, ధీటుగా బదులు ఇవ్వడం జరిగింది. పవన్ కళ్యాణ్ విమర్శించే స్థాయి వైసీపి ప్రభుత్వంకు లేదు, రాబోవు ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఏపి సీఎం కాబోతున్నారు పొత్తుల గురించి పార్టి అధిష్టానం నిర్ణయిస్తుందే కానీ వైసీపి కి జనసేన పొత్తుల గురించి అవసరం లేదు త్వరలో జగన్ జైలుకి పవన్ పవర్ లోకి అవ్వడం ఖాయం ఇదే అద్భుతం అని కిరణ్ రాయల్ అన్నారు. ఏ మంత్రికి కూడా తమ శాఖలో ఉన్న సమస్యలు కనుక్కోలేక పోతున్నారు పవన్ కళ్యాణ్ విమర్శించే హక్కు మంత్రులకు లేదు ముందు మీ శాఖలపై మీరు శ్రద్ధ పెట్టండి, గత ప్రభుత్వం మంత్రులు పవన్ కళ్యాణ్ ను విమర్శించి దిక్కు లేని స్థితిలో పడ్డారు వైసీపి డబుల్ డిజిట్ కే పరిమితం కానున్నారు ఏపిలో ఖచ్చితంగా రాబోవు కాలంలో మధ్యంతర ఎన్నికలు రానుంది, మీరు ఈ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్నమని అంటున్నారు. మరి ప్రతి నెల ఆర్ధిక శాఖ మంత్రి బొచ్చె ఎత్తుకుని ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారు? దివాల తీసి దిక్కు లేని ప్రభుత్వంగా వైసీపి తయారు అయ్యింది. బూతు మంత్రులకు అందరికి జనసేన పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళ భద్రతను గాలికి వదిలి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే పనిలో వీరు పడ్డారు. త్వరలో ఏపిలో వింతలు జరుగబోతుంది వైసీపి నాయకులే త్వరలో చూడబోతున్నారు, వైసీపి ప్రభుత్వంకు దమ్ము ఉంటే రాజీనామా చేసి మాతో ఎన్నికలకు రావాలి అని జనసేన పార్టీ తరపున సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కిరణ్ రాయల్, పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శులు రాజేష్ యాదవ్, సుమన్ బాబు, మునస్వామి, సుమన్, సాయిదేవ్, రాజేష్, కోమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ మహాప్రభో రోడ్లేయండి : చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత



**మదనపల్లి ( జనస్వరం )** : ఆంధ్ర రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా నుండి చిత్తూరు జిల్లా వరకు ఏ జిల్లాలో చూసిన రోడ్లు అత్యంత ప్రమాదకరంగా భయానకంగా మారాయని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత పత్రికాముఖంగా తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పల్లెల్లోని రహదారుల్లో ప్రయాణం ప్రాణాల మీదకు వస్తోంది. కొన్నేళ్లుగా కనీస నిర్వహణ లేక మరమ్మతులకు నోచుకోక పోవడంతో రోడ్లన్నీ అత్యంత ప్రమాదకరంగా మారాయి. వర్షం పడితే పరిస్థితి మరీ దారుణమని అన్నారు. పల్లెల నుండి వ్యవసాయ ఉత్పత్తుల్ని తరలించాలన్న సాగుకు అవసరమైన ఎరువులు వంటివి తెచ్చుకోవాలన్న, ఈ అద్వానపు రోడ్ల మూలంగా ఖర్చు తడిసి మోపెడు అవుతుంది. ఒక పల్లె కాదు ఒక ఊరు కాదు, ఎక్కడ చూసినా ఇదే దుస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధుల్ని రాష్ట్రప్రభుత్వం మూడేళ్లుగా రహదారులకు నామమాత్రంగా ఇస్తూ అధికశాతం నిధులు భవనాల నిర్మాణానికి కేటాయించడంతో గ్రామాలలో కనీస మరమ్మతులకు కూడా నోచుకో వట్లేదు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ లతో చేపట్టిన రహదారుల పనులు గుత్తేదారులకు బిల్లులు చెల్లించక నిలిచిపోయాయి. 26 జిల్లాలు పరిశీలిస్తే రోడ్ల పొడవు 166 కిలో మీటర్లు ఉండగా కనిపించిన గుంతలు 6220 సగటున ఒక కిలో మీటర్ కి 37 గుంతలు కనిపిస్తున్నాయి. రోడ్ల పరిస్థితి ఇలా ఉండటం వల్ల కొన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ద్విచక్ర వాహనాల్లో పైనుండి పడి ఎవరో ఒకరు పడి గాయాల పాలవుతున్నారు. గత సీజన్లో వర్షాకాలం వచ్చేసిందని ఇప్పుడు రోడ్లు బాగు చేయలేని ప్రభుత్వం చెబుతూ వచ్చింది వర్షాలు తగ్గాక పనులు చేస్తామని తర్వాత పట్టించుకోలేదు. ఇటీవలే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి సమీక్షించి నప్పుడు గ్రామీణ రహదారులు వెయ్యి కోట్లు కోట్లు అవసరమని అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. టెండర్లు పిలిచి పాడైన రహదారులు బాగు చేయాలని సీఎం ఆదేశించారు. ఎప్పుడూ టెండర్లు పిలవాలి, ఎప్పుడు పనులు చేయాలి. నెలరోజులు ఆగితే మళ్లీ వర్షాకాలం మొదలవుతుంది. అప్పుడు మళ్ళీ వర్షాలు వచ్చేశాయ్ అని అధికారులు వాయిదా వేస్తారమో అని జోస్యం చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని రహదారులు వేయాలని డిమాండ్ చేశారు.

## పిట్టపాలెం గ్రామ ఉపాధి కూలీలతో జనసేన నాయకులు కరిమజ్జి మల్లీశ్వారావు భేటీ



ఎచ్చెర్ల, (జనస్వరం) : జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈరోజు శుక్రవారం నాడు ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పిట్టపాలేం గ్రామ చెరువులో పవన్ రావాలి పాలనా మారాలి అనే కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలిసి ఇప్పుడు జరుగుతున్న ప్రభుత్వం తప్పిదాలు ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే ఇంతవరకు ఉపాధి కూలీల నగదు ఎకౌంటులో జమ కాలేదు మేము ఎలా బ్రతకగలము అని ప్రజలు వాపోయారు. పిట్టపాలెం గ్రామ ప్రజలకు ఈసారి జనసేనకు అవకాశం ఇవ్వాలని అలాగే జనసేనపార్టీ సిద్దాంతాలను, మేనిఫెస్టో గురించి చెబుతూ ఈసారి జనసేన పార్టీని గెలిపిస్తే గృహిణులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, తెల్లరేషన్ కార్డుకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది, రేషన్ బదులుగా మహిళల ఖాతాల్లో రూ”2500-3500/-వరకు నగదు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆదర్శాలను, ఆచరించే విధానాలను ప్రజలకు కరిమజ్జి మల్లీశ్వారావు వివరించడం జరిగింది. టిడిపి, వైసీపీ ప్రభుత్వ పాలన చూశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి జనసేన పార్టీ పాలన కూడ ప్రజలు చూడాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల వారికి మేలు చేయాలనే ఆలోచనతో ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ గారికి వచ్చే ఎన్నికల్లో జనసేనపార్టీకి మద్దతు ఇచ్చి పవన్ కళ్యాణ్ గారిని గెలిపించుకోవాలని కరిమజ్జి. మల్లీశ్వారావు, పోట్నూరు.లక్ష్మునాయుడు కోరడమైనది. ఈ కార్యక్రమంలో పిట్టపాలేం గ్రామ పెద్దలు, మహిళలు, జనసైనుకులు పంపురెడ్డి ఆదినారాయణ, వినయ్, కెల్లా.భాషా, పిట్ట.గంగులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు రాజకీయంతో ఈదువారి పల్లి గ్రామాన్ని మరచిన వైసీపీ




**కార్వేటినగరం**, **(జనస్వరం)** : చిత్తూరు జిల్లా, కార్వేటినగరం మండలం, గోపీశెట్టి పల్లి పంచాయతీ, ఈదువారి పల్లి గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పాల్గొని ఈ సమస్యను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఈదువారి పల్లి గ్రామాన్ని మరిచారని వైసిపి ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీరు సౌకర్యం సరిగా లేదు, స్మశాన వాటికలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 30 సంవత్సరాలుగా సరైన రోడ్డు లేకుండా గ్రామ ప్రజలు, సరిహద్దు ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గోపిశెట్టి పల్లి రోడ్డు నుండి వయా ఈదు వారి పల్లి AAW మీదుగా గొల్ల కండ్రిగ రోడ్డు వరకు తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉందని, ప్రజలకు అసౌకర్యంగా ఉందని, గతంలో అనేక మంది ఈ రోడ్డు మీద పడిపోయి, దెబ్బలు తగిలిందని తెలిపారు. దీనికి సరైన పరిష్కారం చూపకపోతే జన సైనికులతో కలిసి మహా ధర్నా చేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేను నిలదీయాల్సిన అవసరం ఉందని, ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఉందని, అవసరమైతే నిరసన తెలపాల్సిన ప్రాముఖ్యత ఉందని తెలిపారు. మూడు సంవత్సరాలు మౌలిక వసతుల కల్పనలో విఫలమైన ప్రభుత్వాన్ని గద్దె దించాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యం, రామ రాజ్యం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరిన రాజ్యాధికారం జనసేన తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు శ్యాం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్యదర్శి అజిత్, జనసైనికులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌలు రైతు భరోసా యాత్రతో తాడేపల్లి ప్యాలెస్‌లో టెన్షన్

మొదటి పేజీ తరువాయి

3 వేల మంది కౌలు రైతుల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. జనసేనకు వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేకే వైసీపీ నాయకులు అర్ధంపర్ధం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. జగన్ రెడ్డి రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలగాలంటే ప్రజలంతా పవన్ కళ్యాణ్‌కి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. సోమవారం మధ్యాహ్నం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ''పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి రూ. లక్ష ఆర్ధిక సాయం చేసి భరోసా కల్పించి వారందరికీ అండగా నిలుస్తుంటే వైసీపీ నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రంలో 3 వేల మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా? వైసీపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందకపోబట్టే 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మీరు రైతులకు ఏ విధంగా అండగా నిలిచారో సమాధానం చెప్పాలి. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ వైఫల్యం కాదా? ఇది రైతు ద్రోహి ప్రభుత్వం కాదా? వైసీపీ ప్రభుత్వంలో ఉన్న వారు సమాధానం చెప్పాలి. పవన్ కళ్యాణ్ ప్రతి జిల్లాకి వెళ్తున్నారు. ఎంత మంది ఆత్మహత్య చేసుకుంటే అంత మందికి రూ.లక్ష తన సొంత డబ్బు నుంచి అందిస్తున్నారు. ఆయన సంపాదించిన డబ్బు నుంచి రైతులకు మద్దతు ఇస్తుంటే, అది చూసి రైతులు నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నాయకులు నోళ్లకు పని చెబుతున్నారు.

**- మీ చీకటి పొత్తులు బయట పెట్టండి..**

అసలు పొత్తుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు ఉందా? మీకు దమ్ముంటే 2019లో మీరు పెట్టుకున్న చీకటి పొత్తుల గురించి మాట్లాడండి. మీరు కేసీఆర్ తో పొత్తుపెట్టుకున్న మాట వాస్తవం కాదా? ఓవైసీతో పొత్తు పెట్టుకున్న మాట వాస్తవకం కాదా? బీసీ సంఘాల నాయకులు ఆర్.కృష్ణయ్యతో పొత్తు పెట్టుకున్న మాట నిజం కాదా? ఇవన్నీ పొత్తులు కాదా? మీకేదో 151 సీట్లు వచ్చాయి కదా అని ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వం అన్న ఒక్క మాటకే మీకంత భయం వచ్చిందా? ఉత్తర కుమారుల్లా ఒకరి వెనుక ఒకరు వచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాక్షస పాలన నుంచి విముక్తి కోసం ఎన్నికల ముందు పొత్తులపై స్పష్టమైన ప్రకటన చేస్తే ఈ వైసీపీ నాయకులు పోటీ చేసే పరిస్థితులు కూడా ఉండవు. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వ్యూహం ఏంటో అర్ధం కాక జగన్ రెడ్డి, పీకే అండ్ బ్యాచ్ జుట్టు పీక్కుంటున్నారు. అందుకే ఆ ఉలిక్కి పాటు. సింగిల్ గా రండి, పోటీ చేయండి అని మాట్లాడుతున్నారు. అస్సలు మీరెప్పుడు ఒంటరిగా పోటీ చేశారు. మీవన్నీ చీకటిపొత్తులే కదా. ఎన్నికల ముందు ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పొత్తులు అనివార్యం అయినప్పుడు పార్టీలు వాటిని అమలు చేస్తాయి.

**- రాష్ట్ర మంత్రులు ఉత్తర కుమారులు..**

వైసీపీ నాయకులకు వారి పాలన మీద విశ్వాసం కోల్పోయారు. అందుకే ఉత్తర కుమారుల్లా ప్రగల్భాలు పలుకుతున్నారు. గుడివాడ అమర్నాథ్ రికార్డింగ్ డాన్సులు చేస్తే, అంబటి రాంబాబు సురభీ పద్యాల్లా మాట్లాడుతారు. మరో వ్యక్తి జోగి రమేష్ మైకు కనబడగానే జోకర్ రమేష్ అయిపోతారు. మీలాంటి వారిని మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఈ రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. మరొక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు. తణుకు మున్సిపాలిటీలో టీడీఆర్ బాండ్ల ద్వారా కొట్టేసిన రూ. 400 కోట్లలో రూ. 200 కోట్లు జగన్ రెడ్డికి చెల్లించి మంత్రి పదవి తెచ్చుకున్నారంట. తణుకు ప్రజలే మాట్లాడుకుంటున్నారు. ఆ ప్రజలే మీకు మంత్రి పదవి రావడం ఏంటని నవ్వుకుంటున్నారు.

**- సుభిక్షం అంటే అప్పుల కోసం ముష్టి ఎత్తుకోవడమా..?**

అయ్యా కారుమూరి మీరు రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెబుతున్నారు. మీ మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారు. ఆర్ధిక మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి దగ్గరకు వెళ్తే రాష్ట్రం ఏ మాత్రం సుభిక్షం ఉందో చెబుతారు. రోజూ అప్పుల కోసం ముష్టెత్తుకోవడం కోసం అన్ని చోట్ల తిరుగుతున్న పరిస్థితి మీకు చెబుతారు. అప్పుడు రాష్ట్రం ఎంత సుభిక్షంగా ఉందో మీకు తెలుస్తుంది. ఒక పక్క నుంచి వితంతు ఫించన్లు రద్దు చేస్తున్నారు, ఫించన్లు రద్దు చేస్తున్నారు. ఫించన్లే రద్దు చేస్తుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉన్నట్టా. సమాధానం చెప్పండి. ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉన్నట్టా. దాని గురించి వైసీపీ నాయకులు మాట్లాడండి.. అది మాని ఉత్తర కుమారుడి కబుర్లు చెబితే భవిష్యత్తులో ఇళ్లకే పరిమితం అయ్యే పరిస్థితి వస్తుంది జాగ్రత్త.

**- ప్రెసిడెంట్ మెడల్ మంత్రి..**

బంగారం వ్యాపారం చేసుకునే మరో మంత్రి దాడిశెట్టి రాజా.. ఆయన ప్రెసిడెంట్ మెడల్ వేయక ముందు మాట్లాడాలి. ప్రెసిడెంట్ మెడల్ అంటే జగన్ రెడ్డి బ్రాండు. అది వేసుకుని మాట్లాడడం తగ్గించుకోకపోతే ప్రజలు బుద్ది చెబుతారు.వైసీపీ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు.. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆనవాళ్లు లేవు. ఉద్యోగాల కల్పన లేదు. రాజధాని ఏదో ప్రజలకు తెలియడం లేదు. మహిళల మీద ఇష్టానుసారం దాడులు పెరిగిపోయాయి. అయినా ముఖ్యమంత్రి బయటకు రారు ఒక్క సంఘటనను ఖండిరచరు. మహిళల పట్ల మీకుండే గౌరవం ఇదా? మహిళల రక్షణ పట్ల మీకుండే బాధ్యత ఇదేనా? ఇలాంటి అరాచక పాలన, అన్యాయమైన పాలన చేయడానికా ప్రజలు మీకు అవకాశం ఇచ్చింది. మీ పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అందుకే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వం ప్రజలకు అండగా నిలబడతామని పవన్ కళ్యాణ్ పదే పదే చెబుతున్నారు. పురాణాల్లో రాక్షసుల్ని చంపపడానికి దేవతలకు కూడా మనుషుల అవసరం వచ్చింది. పవన్ కళ్యాణ్ కూడా అదే మాట్లాడుతున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, సంక్షేమం కోసం, పొత్తుల గురించి అవసరం అయినప్పుడు మాట్లాడుతామని స్పష్టంగా చెప్పారు. దానికే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మీరు ఒంటరిగా పోటీ చేయండి ఏం జరుగుద్దో చూద్దాం. ఒక్క సంక్షేమ పథకం అయినా సరిగా అమలు చేశారా? ఫించన్లు ఎంత మందికి రద్దు చేశారు. ఇళ్ల పట్టాలు ఎంత మందికి ఇచ్చారు. మీరు తెచ్చిన ఏడున్నర లక్షల అప్పులు ఏం చేశారు. సీపీఎస్ రద్దు గురించి చెప్పండి. మరోసారి చెబుతున్నాం రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ మాత్రమే పవర్ ఛేంజర్, గేమ్ ఛేంజర్. ఆయన తీసుకునే నిర్ణయాన్ని బట్టే అధికార మార్పిడి జరుగుతుంది. వైసీపీని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరుతాం'' అన్నారు.

# విజయనగరం జిల్లాలో జనసేనపార్టీ లీగల్ సెల్ సమావేశం

**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరంలో హోటల్ కొండపల్లి గ్రాండ్ నందు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ లీగల్ సెల్ చైర్మన్ సాంబశివ ప్రతాప్, వైస్ చైర్మన్ రామచంద్రరావు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ రేవతి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబూ పాలూరు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ సాంబ శివ ప్రతాప్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జనసైనికులు పట్ల ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే జనసైనికులు పాటించాల్సిన న్యాయపరమైన నిబంధనలు తెలియజేస్తూ, రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో నియోజకవర్గ మండల స్థాయి లీగల్ టీమ్ లను జన సైనికులకు, వీర మహిళలకు అండగా భద్రతను ఇచ్చే విధంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లోక్ నాథ్ పట్నాయక్, జిల్లా కార్యదర్శి శరత్ కుమార్, ఉత్తరాంధ్ర మహిళా విభాగం రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మిలక్ష్మీ రాజ్, రాజాం



నియోజకవర్గం నాయకులు ఎన్ని రాజు, విజయనగరం జిల్లా నాయకులు వబ్బిన సత్యనారాయణ, లాలిశెట్టి రవితేజ, గెద్ద రవి, పెద్ది వెంకటేష్, దిండి రామారావు, సంచాన గంగాధర్, పోతల శివ శంకర్, హిమరిక, గోరపల్లి రవికుమార్, గంగాధర్ అలాగే తొమ్మిది నియోజకవర్గాల జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఆముదాలవలస జనసేన నాయకులు

**ఆముదాలవలస, (జనస్వరం) :** ఆముదాలవలస నియోజకవర్గం, పనుకుపర్తి గ్రామంలో ఇటీవలే పిడుగు పాటుకు మృతి చెందిన 12ఏళ్ల పాప మేఘన కుటుంబానికి ఈరోజు జనసేన నాయకులు కోరుకొండ.మల్లేశ్వరావు, ఎంపీటీసీ విక్రమ్, సంగం, సంతోష్ నాయుడు, శ్రీను, ప్రసాద్, శివ్వలా. సురేష్ పరామర్శించారు. మృతి చెందిన కుటుంబంలో తండ్రికి ముగ్గురు ఆడపిల్లలు అందులో రెండో పాప చనిపోవడం చాలా బాధాకరం అని జనసేన నాయకులు చెప్పారు. ఆ కుటుంబానికి కొద్ది రోజుల్లో గ్రామ జనసైనికులు, కార్యకర్తలతో కలిసి కొంత ఆర్థికంగా ఆ కుటుంబానికి సాయంగా ఉంటాం అని పార్టీ తరుపున భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అల్లేన గణేష్, ఆనంద్, కాశి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనసేనాని సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర పార్టీ నుంచి జనసేన పార్టీలోకి చేరికలు



**అచ్యుతాపురం, (జనస్వరం) :** అచ్యుతాపురం మండలంలోని సెజ్ కాలనీ మోటూరు వానిపాలెం గ్రామం నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు మరియు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన, కౌలు రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రారంభించిన కౌలు రైతుల భరోసా యాత్ర మరియు కార్యకర్తల కోసం ఆయన తీసుకువచ్చిన క్రియాశీలక సభ్యత్వం లాంటి నిర్ణయాలు నచ్చి అదే విధంగా ప్రజల కోసం నిలబడి ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించే రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జ్ సుందరపు విజయ్ కుమార్ నాయకత్వంపై భరోసాతో ఆయన సమక్షంలో వైయస్సార్సీపి మరియు టిడిపి పార్టీకి చెందిన సుమారు 80 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన అచ్యుతాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కోరుకొండ ప్రసాద్, సర్పంచ్ కరెడ్ల సూర్యప్రకాష్, కంఠం రెడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేసిన జనసేన నాయకులు

**చోడవరం ( జనస్వరం )** : చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండల కేంద్రంలో R&B రహదారి పై పెద్ద పెద్ద గుంతలు పడి అనేకమంది వాహనదారులు ప్రమాదములు గురగుతున్నారు. వాటికి మరమ్మతులు చెయ్యకపోవడంపై స్పందించి జనసేన పార్టీ తరపున ఇంచార్జ్ PVSN రాజు ఆధ్వర్యంలో WBM మెటీరియల్ తో గుంతలు పూర్తి స్థాయిలో ఎక్కువ కాలం ఉండేటట్లు పూడ్చి రహదారిని బాగుచెయ్యడమయినది. ఈ సందర్భంగా ఇంచార్జ్ PVSN రాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రహదారులు పరిస్థితి దారుణంగా ఉందని నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా ఉందని అన్నారు. రోజూ అనేకమంది ప్రమాదాలకు గురగుతున్నా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండడం దుర్మార్గమన్నారు.



ఇలాగే ప్రజలపట్ల వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లిచుకొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు, నాయకులు పరవాడ దొరబాబు, బంటు నాయుడు బాబు, ఈటంశెట్టి జగ్గునాయుడు, ఆర్పి త్రినాధ్, చింతల కిషోర్, దాసరి చిన్నబ్బాయి, కోన రమణ, జనసైనికులు పాల్గొన్నారు.

## బాసురు గ్రామ జనసైనికులతో ఆత్మీయ సమావేశం


**శ్రీకాకుళం ( జనస్వరం )** : పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గర్భన సత్తిబాబు గారు ఆధ్వర్యంలో బాసురు గ్రామ జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంట నష్టం వచ్చి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ గారు లక్ష రూపాయల చొప్పున 3000 మంది కౌలు రైతులకు 30 కోట్లు సహాయం ప్రకటించడం జరిగింది. మొదటి రెండు మూడు విడతలు భాగంగా అనంతపురం, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాలో చనిపోయిన కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ గారు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని గ్రామాల్లోని ప్రజలకు చేరువయ్యేలా



జనసైనికులు బాధ్యత తీసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ తవ్వకం

**నెల్లూరు ( జనస్వరం )** : కోవూరు నియోజకవర్గం పరిధిలోని తలమంచి మరియు కావలి నియోజకవర్గం పరిధిలోని నార్త్ ఆములూరు గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతంలో చెట్లను తొలగించి గ్రావెల్ ని అక్రమంగా తరలించేస్తున్నారని జనసేన నాయకులు అన్నారు. దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు 30 గడుగులు లోతుకి గ్రావెల్ తోవ్వేసి అక్రమ సంపాదనకు ఈ గ్రావెల్ మాఫియా తెరలేపారు. ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా ప్రభుత్వ అధికారులు అలాగే అటవీ శాఖ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఒక్క రోజుకు కనీసం 500 టిప్పర్లు లోడుతో ఈ గ్రావెల్ తరలించడం జరుగుతుంది. ఈ అక్రమ గ్రావెల్ తరలించే క్రమంలో ఆ ప్రాంతంలో ఉండే పొలాలు మొత్తం నాశనం అయిపోయాయి. గ్రామం మొత్తం పూర్తిగా ఎర్ర మట్టితో నిండిపోయింది. అధిక సంఖ్యలో టిప్పర్లు తిరగడం వలన రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. అధికారులకు పలుమార్లు చెప్పినాకుడా ఏమీ ప్రయోజనం లేదు, పైగా వైసీపీ నాయకులు దౌర్జన్యానికి



పాల్పడుతున్నారని గ్రామస్థులు చెప్తున్నారు. ఈ దందాలో వైసీపీ MLA లు భాగస్వామ్యులు అయి ఉన్నారని.. వాళ్ళని ఎదిరించే ధైర్యం లేక గమ్మున ఉండిపోవలసి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తూ జిల్లా ప్రభుత్వ అధికారులకు, అలాగే కావలి RDO గారికి, అల్లూరు మండల తహాశీల్దార్ గారికి, నెల్లూరు RDO గారికి జనసేనపార్టీ తరుపున ఈ గ్రావెల్ దందాని తక్షణమే ఆపేసి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా కోరడం జరుగుతుందన్నారు.

## వైసిపి నాయకులకు మంత్రులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చిన జన సేన నాయకులు

**నెల్లూరు ( జనస్వరం )** : షేక్ మహబూబ్ మస్తాన్ గారు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ మంత్రులు గత కొన్ని రోజులుగా దమ్ముంటే సింగల్ గా పోటీ చేయాలని జనసేన పార్టీ రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు 2004 ఎలక్షన్స్ లో టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎంతో పొత్తు పెట్టుకొని ఎలా గెలిచాడో గుర్తించుకోవాలన్నారు. ఆ విధంగా రాజశేఖర్ రెడ్డిదమ్మున్న నాయకులు కాదా అని ప్రశ్నించారు. మా అధ్యక్షులు ఎవరితో పొత్తు పెట్టుకోవాలన్నా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు కలిగేలా ఉంటుంది తప్ప తన స్వలాభం కోసం ఎప్పుడు చూసుకునే వ్యక్తి కాదని అన్నారు. అలాగే 30 కోట్లు రూపాయల రాష్ట్రంలో మూడు వేల మంది రైతులకు రైతు భరోసా ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కౌలు రైతులకు కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తున్నారన్నారు. వైసీపీ నాయకులకు మంత్రులకు కీలక పాత్ర పోషించిచున నాయకులరా మా అధ్యక్షులను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

## కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ నోరు అదుపులో పెట్టుకో

**కర్నూలు, (జనస్వరం)** : జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ కి లేదని, నీ స్థాయి తెలుసుకొని మాట్లాడు అని కర్నూలు జిల్లా జనసేన నాయకులు పవన్ కుమార్ అన్నారు. కర్నూలు నగరంలోని నేడు జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ మీ పైన పోటీ చేయడానికి మా జనసైనికులు చాలని పవన్ కళ్యాణ్ అక్కర్లేదన్నారు. ముందుగా మూడు రాజధానుల పేరుతో కర్నూలు నగరంలో రెండు సార్లు భారీ ర్యాలీలు పాలాభిషేకాలు చేసిన మీరు మూడు రాజధానులలో భాగంగా కర్నూలుకు న్యాయ రాజధాని ఎప్పుడు తీసుకొస్తున్నారో చెప్పాలన్నారు. అలాగే కర్నూలు నగరంలో చిన్నారి ప్రీతి బాయ్ కేసును సీబీఐ కి అప్పజెప్పామని, సిబిఐ నిందితులకు శిక్ష పడే విధంగా లోతుగా విచారణ చేస్తుందని చెప్పి ప్రెస్ మీట్స్ పెట్టి ప్రచారం చేయడం జరిగింది. మరి ఇప్పటి వరకు కూడా ఈ కేసులో నిందితులను ఎందుకు ప్రభుత్వం శిక్షించలేదన్నారు.




నిరుద్యోగులకు కనీసం ఉద్యోగ అవకాశాలు కల్పించే లేనటువంటి దీన స్థితిలో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఉందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పేద మహిళ కుటుంబానికి అండగా నిలిచిన జనసేన నాయకులు



**విశాఖపట్నం, (జనస్వరం)** : విశాఖపట్నం, గాజువాక నియోజకవర్గం, 88 వార్డ్, యాదవ్ జగ్గరాజు పేట గ్రామంలో గత 20 సంవత్సరాల నుంచి సుకన్య ఇద్దరు కుమార్తెలతో కలిసి జీవనం సాగిస్తూ మొదటి కుమార్తె సరిత వివాహము చెయ్యడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ గుర్తించి, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో జనసేన కుటుంబంగా భావించి సోదరి వివాహానికి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్ వారి కుటుంబంతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ఒక సోదరిగా మీకు మా వంతు బాధ్యతగా సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్లో మీకు ఎటువంటి అవసరం ఉన్నా మీకు జనసేన కుటుంబం ఉందని మర్చిపోవద్దని మీకు ఎల్లవేళలా తోడుగా ఉంటాము అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న, అశోక్, చలం, ఉపేంద్ర, కన్నారావు, జీవన్, బాలు, హేమంత్, గోపి, శ్రీను, నాయుడు, జనసైనికులు పాల్గొన్నారు.

## యువతా మేలుకో – జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న జనసేన నాయకులు సిద్ధు

కావలి ( జనస్వరం ) : జనసేన యువ నాయకుడు సిద్దు గారి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలంలోని బిట్రగుంటలో యువతా మేలుకో అనే కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దు గారు మాట్లాడుతూ ప్రతి యువకుడు అంబేద్కర్ ఆశయాలను చేగువేరా పోరాట స్ఫూర్తితో తమ హక్కుల కోసం గ్రామంలోని సమస్యల మీద చాలా గట్టిగా ప్రశ్నించి పోరాడి సాధించుకోవాలి అని తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో అవినీతి అరాచకాలు లేనటువంటి యువతకు ఉపాధి చూపించి అభివృద్ధి చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ గారికి జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో భారీగా యువకులు పాల్గొనడం జరిగింది.

# టీం పిడికిలి ఆధ్వర్యంలో " జనసేన కౌలు రైతు భరోసా యాత్ర " పోస్టర్లు ఆవిష్కరణ

## కదిరిలో




రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు 30 కోట్ల రూపాయలతో తన సొంత నిధుల నుంచి ఒక్కొక్క కుటుంబం కు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ, ఆ రైతుల కుటుంబాలకు అండగా ఉండాలని అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతు భరోసా యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. ఈ రైతు భరోసా యాత్ర గురించి రాష్ట్ర ప్రజలకు తెలిసేలా NRI జనసేనపార్టీ విభాగం మైలవరం రాజ గారు టీమ్ పిడికిలి ఆద్వర్యంలో పోస్టర్లు ముద్రించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో ఈ రైతు భరోసా యాత్ర పోస్టర్లు శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజక వర్గం జన సేన పార్టీ ఇంచార్జీ శ్రీ భైరవ ప్రసాద్ గారి చేతుల మీదుగా విడుదల చెయ్యడం జరిగింది.

## పాలకొండలో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పుల బాధలతో, నష్టాలతో నిండా మునిగి ఎటు వెళ్ళాలో తెలియక ఆత్మహత్యే మార్గం అని చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు అండగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు నేను ఉన్నాను అని భరోసా ఇచ్చి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసి గొప్ప మనసును చాటుకున్నారు. దీనికి అండగా టీం పిడికిలి రాజా మైలవరపు సహాయ సహాకారంతో ఈ రైతు భరోసా యాత్ర ప్రజలకు చేరువయ్యేలా పాలకొండ నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు పోస్టర్స్, స్టిక్కర్లను పంపిణీ చేయడం జరిగింది అని *టీమ్ పిడికిలి కోఆర్డినేటర్ మత్స పుండరీకం అన్నారు. 2024 లో పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అవ్వాలనే దిశగా టీం పిడికిలి రాజా మైలవరపు ఎంతో కృషి చేస్తున్నారు. జనసైనికులు సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా కృషిచేయాలి అన్నారు. అనంతరం గోడలకు వాల్ పోస్టర్లు, ఆటో లకు స్టిక్కర్లు అతికించారు.

## మర్రిపాడులో



పంట నష్టపోయి, అప్పులు పాలై ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు జనసేనపార్టీ అండగా నిలుస్తుందని మర్రిపాడు మండల జనసేనపార్టీ అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి అన్నారు. NRI జనసైనికుడు మైలవరపు రాజా ఆధ్వర్యంలో టీం పిడికిలి వారు రూపొందిచిన గోడ ప్రతులు, ఆటో స్టిక్కర్లును మర్రిపాడు మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు చేతులు మీదుగా ఆవిష్కరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రైతుల కోసం చేస్తున్న ఓదార్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ గోడ ప్రతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జనసేనపార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా టీం పిడికిలి వారు చేస్తున్న సేవలు వెళకట్టలేనివి అని అమె తెలిపారు.

## చీపురుపల్లిలో



చీపురుపల్లి నియోజకవర్గం గరివిడిలో జనసేన నాయకులు సిగా తవిటి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ లు విడుదల కార్యక్రమమునకు జమ్ము ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జమ్ము మాట్లాడుతూ చనిపోయినటువంటి కౌలు రైతులకు 3000 వేల మందికి 30 కోట్లు రూపాయలు ఇచ్చిన దానిని జనాల్లోకి తీసుకువెళ్లాలని నిర్వహించినటువంటి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ ఈ సందర్భంగా ఎప్పటి నుంచో రాష్ట్రంలో ముఖ్యమంత్రి గానీ మరియు జిల్లాలో మంత్రులుగా గానీ ఉన్నప్పటికీ ఇప్పటికీ కనీసం తన సొంత నిధులు నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టని వైనం మనమందరం చూస్తున్నాము. అలాగే ఎన్ని ప్రభుత్వాలు మారిన అన్నం పెట్టే రైతులు పరిస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాలకొండలో



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ కేంద్రలో టీమ్ పిడికిలి రైతు భరోసా యాత్ర పోస్టర్లును జనసేన నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎన్ని రాజు ఆవిష్కరించారు. గత టీడీపీ ప్రభుత్వం, ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం చెయ్యలేని పనిని చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజల్లో ఒక మార్పుకు శ్రీకారం చుట్టింది ఈ రైతు భరోసా యాత్ర అని జనసేన నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎన్ని రాజు అన్నారు. జనసేన పార్టీ NRI విభాగం టీమ్ పిడికిలి రాజ మైలవరం 175 నియోజకవర్గాలకు జనసేన పార్టీ రైతు భరోసా పోస్టర్లను పంపిచండం జరిగింది. అదేవిధంగా పాలకొండ నియోజకవర్గ కేంద్రలో ఈరోజు జనసేన పార్టీ నాయకులు టీమ్ పిడికిలి కోఆర్డినేటర్ మత్స.పుండరీకం ఆధ్వర్యంలో రైతు భరోసా యాత్ర పోస్టర్ లను ఆటోలకు, గోడలకు అతికించారు.

## రామచంద్రాపురంలో



రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల మంది కౌలు రైతులకు అండగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు 30 కోట్ల రూపాయల సహాయం అందజేస్తున్నారు. దీని నిమిత్తం పిడికిలి టీమ్ వారు ఏర్పాటు చేసిన ఈ పోస్టర్ ను రామచంద్రపురం పట్టణము జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.

## ఆముదాలవలసలో



"టీం పిడికిలి" సహకారంతో ప్రచురించిన గోడ పత్రికలను రేగిడి ఆమదాలవలస మండల నాయకులు రెడ్డి.బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉంగరాడమెట్ట జంక్షన్ వద్ద రాజాం నియోజకవర్గ నాయకులు యు.పి.రాజు చేతులు మీదగా గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యు.పి.రాజు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు భరోసాగా ఒక కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 3000 (మూడు వేల ) కుటుంబాలకు పవన్ కళ్యాణ్ 30 కోట్లు తన సొంత కష్టార్జితంతో ఆర్థిక సహాయాన్ని చేస్తున్నారని, రైతులు సంక్షేమం పవన్ కళ్యాణ్ తోనే సాధ్యం అని జనసేన పార్టీకి ఒక అవకాశం కల్పించామని కోరారు.

## అనకాపల్లిలో

పాయకరావుపేట జనసేన పార్టీ కార్యాలయం వద్ద పిడికిలి టీమ్ వారు రూపొందించిన గోడ పత్రికలు, ఆటోలు స్టిక్కర్లును జనసేన యూవ నాయకులు గెడ్డం చైతన్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అప్పులుపాలైన




ఆత్మహత్య చేసుకున్న ఒక్కో రైతు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 3 వేల మంది రైతులు అదుకునేందుకు పవన్ కళ్యాణ్ 30 కోట్ల సొంత డబ్బులు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి జనసైనికులు తీసుకెళ్లాలని చైతన్య పిలుపునిచ్చారు.

## తాడికొండలో



ఈ రోజు నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలం లో " టీం పిడికిలి " వారు జనసేన అధినేత చేస్తున్న రైతు భరోసా యాత్ర కౌలు రైతులకు సహాయం అందించే కార్యక్రమం గురించి ప్రచారం చేసే పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు తులా చినబాబు, ఉలుసు సౌజన్య,పాలా వీరాస్వామి, కాకర్ల నాని,మండల అధ్యక్షలు పోలిరెడ్డి వెంకటరత్నం,టౌన్ నాయకులు రంగ రమేష్,పూర్ణ, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు సత్తిబాబు, మూర్తి ,టీమ్ పిడికిలి సభ్యులు రామకృష్ణ,రఫీ,రాజా ,శివ సాయి,షణ్ముఖ్ మరియూ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎచ్చర్లలో



చనిపోయిన ఒక్కో రైతు కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున పవన్ కళ్యాణ్ అందిస్తున్నారని.. ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకులు కాంతి శ్రీ గారు తెలిపారు. టీం పిడికిలి వారు రూపొందిచిన గోడ పత్రికలు ఆటో స్టిక్కర్లును సుభద్రాపురం జంక్షన్ వద్ద జనసేనపార్టీ కేంద్రం కార్యాలయం వద్ద పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపలో వైసీపీ ఎమ్మెల్యేలను నిలదీసి పరుగులు తీయిస్తున్నారు



* జనసేన అధినేత పవన్ కల్యాణ్ గారి కౌలు రైతు భరోసా యాత్ర సీబీఐ దత్తపుత్రుడికి జీర్ణం కావడం లేదు
* ధర్మవరంలో జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం, (జనస్వరం)** : రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలనే సదుద్దేశంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'కౌలు రైతు భరోసా యాత్ర' చేపడితే దానికి వస్తున్న అపూర్వ స్పందన చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి అవాకులుచవాకులు పేలుతున్నారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు చిలకం మధుసూధన్ రెడ్డి మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలపై ప్రజలు చేస్తున్న తిరుగుబాటును చూసి ముఖ్యమంత్రి దిక్కుతోచని పరిస్థితుల్లోకి వెళ్లిపోయారని, అందుకే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పాలన చేతకాక వ్యవస్థలను అస్తవ్యస్థం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం ధర్మవరంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా చిలకం మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ "క్షేత్రస్థాయిలో వైసీపీ పాలనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గ్రామాల్లోకి వెళితే మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారు. పరుగులు పెట్టిస్తున్నారు. ప్రజా స్పందనకు భయపడి కొంతమంది నాయకులు గ్రామాల్లోకి వెళ్లడానికి భయపడుతున్నారు. దీనిని జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి జగన్ దత్తపుత్రుడు, చేతకాని వాళ్లు ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. మా నాయకుడు ప్రజలకు దత్త పుత్రుడు తప్ప ముఖ్యమంత్రిలా సీబీఐకో, చంచల్ గూడ జైలుకో దత్తపుత్రుడు కాదు.

*** పాలన చేతకాకపోతే తప్పుకోండి :**

మ్యానిఫెస్టోలు ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేశామని వైసీపీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్రంలో మద్యం ఏరులై పారేలా చేశారు. దీనిపై వచ్చిన ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. మత్స్యకారుల అభ్యున్నతికి పాటుపడతామని హామీ ఇచ్చి వాళ్ల జీవన భృతిని దెబ్బతీసేలా జీవో 217 ను తీసుకొచ్చారు. కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటే రూ. 7 లక్షలు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చలేక, పవన్ కళ్యాణ్ గారు ఆర్థిక సాయం చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారు. సభకు వస్తున్న రైతులను అడ్డుకుంటున్నారు. విద్యుత్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు పెంచింది వాస్తవం కాదా? ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పిన మాట తప్పడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులకు పాలన చేతకాకపోతే తప్పుకోండి.

*** రాజుల్లా గుర్రాలపై తిరుగుతున్నారు :**

వైసీపీ నాయకుల అవినీతి పెచ్చుమీరుతోంది. భూ కబ్జాలు, ఇసుక దోపిడి చేసి పది తరాలకు తిన్న తరగనంత కూడబెడుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు అయితే రాజుల్లా కోటలు కట్టుకొని, గుర్రాలపై తిరుగుతున్నారు. పూటకో కారు మారుస్తూ రోడ్లపై తిరుగుతున్నారు. ఇవన్నీ మీకు తెలియకుండానే జరుగుతున్నాయా? మీకు తెలియకపోతే మాతో రండి మేము చూపిస్తాం. వైసీపీ నాయకులు ఖర్చు పెడుతున్న సొమ్మంతా ఎవరిదీ? ప్రజలది కాదా? పరిస్థితి ఇలానే కొనసాగితే ప్రజలే తిరగబడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయి. మీ అవినీతి పాలనపై ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. ఇది మంచి సంప్రదాయం కాదు.

*** అన్ని వర్గాలను మోసం చేశారు :**

మాది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే వైసీపీ నాయకులు ఆ రైతులను నిలువునా ముంచేశారు. సబ్సిడీలు ఎత్తేశారు. ఎరువులు, పురుగుల మందుల ధరలు పెంచేశారు. సబ్సిడీపై ఇచ్చే వ్యవసాయ పరికరాలను నిలిపివేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి ఉద్యోగులను మోసం చేశారు. యువత, భవన నిర్మాణ కార్మికులు, బీసీ వర్గాలను నిలువునా ముంచారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయి. రౌడీలు రాజ్యమేలుతున్నారు. వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అవినీతి లేని పాలన కావాలనుకుంటున్నారు. వ్యవస్థలను కాపాడే వ్యక్తుల కోసం ఎదురుచూస్తున్నారని" అన్నారు.

## అత్యాచారాలను, హత్యలను నిలువరించలేని అసమర్థ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి



**గుంటూరు, (జనస్వరం)** : అత్యాచారాలను, హత్యలను నిలువరించలేని అసమర్థ ప్రభుత్వం వెంటనే గద్దె దిగి తిరిగి ప్రజాభిప్రాయానికి అవకాశం కల్పించాలని గుంటూరు జిల్లా జనసేనపార్టీ అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ డిమాండు చేశారు. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా గుంటూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారి పిలుపు మేరకు ఈరోజు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ముందు గల డా: బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనదీక్షా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం భావన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేసింది లేకపోగా అప్పులవూబిలోకి రాష్ట్రాన్ని నెట్టివేసిందని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. రక్షణ కల్పించవలసిన స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి, హోమ్ మంత్రి, మహిళా కమిషన్ చైర్మన్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులే బాధ్యతారహితంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, వీరికి రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదు కనుక తక్షణమే రాజీనామా చేసి నూతన ప్రభుత్వ ఏర్పాటుకు వీలు కల్పించాలని కోరారు. కార్యక్రమాన్ని సందర్శించి మద్దతు తెలిపేందుకు విచ్చేసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, హాస్పిటల్స్, ఆఫీస్ లతో సహా చివరికి సొంత ఇళ్లలో కూడా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళలు స్వేచ్ఛగా తిరిగినప్పుడే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లు అని ఒకప్పుడు పెద్దలు చెప్పేవారని, కానీ నేడు పట్టపగలు కూడా మహిళలు ఒంటరిగా బయటకు రావడానికి భయపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ రంగిసెట్టి సుమన్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల పార్టీ అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, పార్టీ కార్యాలయ ఇంచార్జి సిరిగిరి మణికంఠ, ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, దమ్మాలపాడు ఎంపీటీసీ శిరిగిరి రామారావు, వీరమహిళలు మాలెంపాటి సౌజన్య, తిరుమలశెట్టి మల్లీశ్వరి, జనసైనికులు కేదారి రమేష్, అడపాల ధర్మరాజు, తదితరులు ప్రసంగించగా వీరమహిళలు నామా పుష్పలత, సూలం రాజ్యలక్ష్మి, జనసైనికులు రాట్నాల సోమశేఖర్, బిట్రగుంట కృష్ణారావు, తోట హరి, బళవుల వెంకటకృష్ణ, అంచుల ఆంజనేయులు, తోట శ్రీను, మిద్దెం లక్ష్మీనారాయణ, చేపూరి వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి సాంబ, అంబటి రామసాయి, ఏసుబాబు, చిట్యాలు, బత్తిన శ్రీను, సుబ్బు, రామాంజనేయులు, తిరుమల సాంబ, తాడువాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోజుకో అత్యాచారం-రోజుకో హత్య ఇది జగన్ రెడ్డి పాలన



**నరసరావుపేట, (జనస్వరం)** : నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మెమోరాండం ఇవ్వడానికి బయలుదేరిన సయ్యద్ జిలానిని గడియార స్తంభం సెంటర్ లోనే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తుండగా పోలీసులు పర్మిషన్ లేదని అడ్డుకున్నారు. జిలాని మాట్లాడుతూ కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడానికి పర్మిషన్ అవసరం లేదని పోలీసులు ఎంత అడ్డుకున్న మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను మెమోరాండం ద్వారా కలెక్టర్ కి తెలియజేస్తాం అని కలెక్టర్ కార్యాలయం వైపు ముందుకు సాగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారిరువురి మధ్య తోపులాట జరిగింది. అయినా సరే జిలాని జనసైనికులు కలెక్టర్ కార్యాలయం వైపు దూసుకొని పోతుండగా పోలీసులు అత్యుత్సాహం చూపి జిలాని గారి మీద జనసైనికులు మీద దాడి చేసినారు. ఈ సంఘటనలో సయ్యద్ జిలానికి స్వల్పగాయాలయ్యాయి. అయినా గాయాల సైతం లెక్క చేయకుండా ముందుకు సాగి పాదయాత్ర చేసుకుంటూ కలెక్టర్ కార్యాలయంలో కి కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళిన తనమీద పోలీసులు దాడి చేయటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే జిలాని మాట్లాడుతూ పాదయాత్రలో ముద్దులు పెట్టుకుంటూ.. అక్క ..చెల్లి.. అవ్వా అంటూ రాష్ట్రమంతా తిరిగి మహిళలకు రక్షణగా ఉంటానన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రంలో రోజుకో అత్యాచారం, హత్య జరుగుతుంటే పట్టించుకోకుండా తాడేపల్లి ప్యాలెస్ లో సేద తీరుతున్నాడని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా నరసరావుపేట కలెక్టరేట్ ఎదురుగా తలపెట్టిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని అధికార పార్టీ నాయకులే అత్యాచారాలకు ఒడికడుతున్న పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. చిన్న పిల్లలను కూడా వదలడం లేదన్నారు. రాష్ట్రంలో ఏదో ఒక మూల మహిళలు అత్యాచారానికి బలవుతున్నా హోంమంత్రి, మహిళ కమిషన్ చోద్యం చూస్తూ మొద్దు నిద్రపోతున్నారని విమర్శించారు. తల్లిదండ్రులు సరిగా పెంచకపోవడం వల్లే అత్యాచారాలు జరుగుతున్నాయని హోం మంత్రి మాట్లాడం సిగ్గుచేటని, ఇటువంటి వారు ప్రజల్ని పాలించడం దౌర్భాగ్యమని జిలాని అన్నారు. దశ దిశ లేని దిశ చట్టంతో ఎవరికి ప్రయోజనం లేదన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా మొద్దు నిద్ర విడి రాష్ట్రంలో ఏమి జరుగుతోందో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి ఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద్ బాబు, బెల్లంకొండ ఈశ్వర్, వీరవల్లి వంశీ, Sk అష్రఫ్, కృష్ణంశెట్టి గోవింద్, అచ్చుల సాంబశివరావు, భాష, ఖాజా, ఉస్మాన్, వీరమహిళలు భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

## జనసేనపార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**అనంతసాగరం, (జనస్వరం)** : పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ పార్టీ సిద్ధాంతాల్ని పల్లెల్లో సైతం తీసుకెళదామని మర్రిపాడు మండల జనసేన అధ్యక్షురాలు ప్రమీలా ఒరుగంటి అన్నారు. పల్లె పల్లెకు జనసేన పార్టీ సిమెంట్ బెంచిలు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అనంతసాగరంమండల జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కాకి జాషువా ఆధ్వర్యంలోపెన్నా కృష్ణా_రీజనల్ కమిటీ కో ఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి గారి సహాయ సహకారంతో జనసేన పార్టీ సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మర్రిపాడు మండల అధ్యక్షురాలు ప్రమీలా ఒరుగంటి, వీరమహిళలు, పెనగలూరు చంద్రకళ, ప్రవళిక చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాకి జాషువా, మర్రిపాడు మండల ప్రధాన కార్యదర్శి గంటా అంజి, కలువాయి మండల నాయకులు నరేష్ అనంతసాగరంమండల జనసైనికులు మంగళ పెంచలయ్య, పెంచల రావు, విజయ్, పెనగలూరు చిన్నయ్య, యశ్వంత్, చిన్నా జనసేన తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు జనసేనపార్టీ ఆధ్వర్యంలో వీరమహిళల ఆత్మీయ సమావేశం



**తిరుపతి, (జనస్వరం)** : జనసేన పార్టీ మహిళా విభాగం రాయలసీమ మహిళా ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా తిరుపతిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత పాల్గొని అక్కడ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల ప్రాధాన్యతను వివరిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో మహిళలకు సముచితమైన స్థానం కల్పించారని తెలియజేస్తూ, ప్రస్తుతం ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళలపై అత్యాచారాలు దాడులు ఎక్కువయ్యాయని ప్రభుత్వం వీటిని నివారించి మహిళలకి రక్షణ కల్పించాల్సినదిపోయి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థ కూడా వైసిపి కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారని, గోరంట్ల తేజస్వినిపై జరిగిన అత్యాచార హత్యని ఆత్మహత్యగా పోలీసులు చిత్రీకరించారని తెలిపారు. జనసేన పార్టీ తేజస్విని కుటుంబానికి అండగా ఉండి రీపోస్ట్ మార్టం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయగా అప్పుడు రీపోస్టుమార్టం చేసి పోలీసులు అత్యాచారంగా తేల్చారని తెలియజేశారు. ప్రజలకు మంచి, మహిళలకు రక్షణ కల్పించాలంటే జనసేన పార్టీతోనే సాధ్యమని కనుక గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ కోసం కష్టపడి పార్టీని బలోపేతం చేసి 2024 వ సంవత్సరంలో పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం పెండ్యాల శ్రీలతని రాయలసీమ మహిళా ప్రాంతీయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాళ్లు ఆకుల వనజా గారు, జ్యోతి గారు, శ్రీకాళహస్తి ఇంచార్జ్ వినుతా, సుహాసిని, మమత, తిరుపతి ఇంఛార్జ్ కిరణ్ రాయల్, పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గడప గడపకు వైఎస్సార్సీపీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు నిరసన సెగలు : జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం)** : కరెంటు చార్జీలు, పెట్రోల్ డీజిల్ చార్జీలు ఇంటి పనులు, బస్సు చార్జీలు, స్కూల్ కాలేజీ ఫీజులు, చివరికి నీటి చెత్త పన్నులు బాదుడే... బాదుడు, బాదుడే... బాదుడు అని గతంలో మీరు చెప్పి... ఇప్పుడు బాదుతున్నారు కదన్నా అని ప్రజలు సూటి సూటిగా ప్రశ్నిస్తున్నారు? అని జయరాం అన్నారు. ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాత్రి 12 గంటల సమయంలో కూడా స్త్రీలు నిర్భయంగా తిరగాలని, తిరుగలేని లేనిపక్షంలో ఎవరైతే రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉంటారో వారి కనుగుడ్లు పీకాలి అని చెప్పారని, ప్రతి రోజూ రాష్ట్రంలో ఏదో ఒక చోట స్త్రీలపైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఇప్పుడు మేము ఎవరి కనుగుడ్లు పీకాలని మహిళలు అడుగుతున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మూడేళ్లుగా ప్రత్యేక హోదా గురించి నోరెత్తలేదు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి నేడు సందు సందుకు బ్రాందీ షాపు పెట్టారు. పన్నులు, చార్జీలు పెంచి పేదల కడుపు కొడుతున్నారన్నారు. రైతు సబ్సిడీలను ఎత్తేసి రైతులను మోసం చేస్తున్నారని, పోలవరం 2021 పూర్తి చేస్తామని చెప్పి నేడు చేతులెత్తేశారని, డ్వాక్రామహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి కేవలం వడ్డీ మాఫీ చేసి డ్వాక్రా మహిళలను మోసం చేశారు. మెగా డీఎస్సీ అన్నావ్ – జాబ్ కాలండర్ అన్నావ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు అన్ని నిర్వీర్యం చేశారన్నారు. మైనారిటీలకు ఎన్నో హామీలు ఇచ్చారు ఎన్ని హామీలు నెరవేర్చారు? పాలన చేతకాక పూటకొక అబద్ధం చెప్తున్నారు. కౌలు రైతుల కోసం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తను చెమటోడ్చి సంపాదించిన సొమ్మును త్యాగం చేసి, ఇప్పటికే దాదాపు 200 మంది కౌలు రైతు కుటుంబాలను ఆదుకున్నాడని, అది చూచి ఓర్చుకోలేక పవన్ కళ్యాణ్ పైన మంత్రుల చేత, ఎమ్మెల్యేల చేత వ్యక్తిగత దూషణలు చేయిస్తూ శునకానందం పొందుతున్నారు. ఇప్పటికైనా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను చిత్తశుద్ధితో ఆదుకొని వారి కుటుంబాలకు మంచి చేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## నర్సులని గౌరవించిన జగ్గంపేట ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర

జగ్గంపేట ( జనస్వరం ) : ప్రపంచ నర్సుల దినోత్సవ సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర, ఆయన సతీమణి నర్సులను గౌరవించారు. ఆయన మాట్లాడుతూ నర్సులు డ్యూటీకి వచ్చింది మొదలు డ్యూటీ దిగి వెళ్ళే వరకు అలుపు ఆయాసం లేకుండా, విసుగూ విరామం లేకుండా, క్షణం విశ్రాంతి తీసుకోకుండా ప్రాణాలున్న మరబొమ్మల్లా పనిచేస్తారు. వారు చేసే సేవలు అమూల్యమైనవన్నారు. ఆస్పత్రిలో సందడిగా తిరిగే నర్సులు జీవితంలో సమస్యలెన్నో, సంగ్రామ భేరీలు మోగిస్తూ మనశ్శాంతిగా ఉండనివ్వవు. షిఫ్ట్‌లలో పనిచేస్తూ వేళకు తిండిలేక, సమయానికి నిద్రలేక, పరామర్శించే పరిస్థితిలేక, సమాజంలో చెప్పుకోదగ్గ గుర్తింపులేక, చాలీచాలని జీతాలతో జీవితాలను బొటాబొటిగా గడుపుతుంటారన్నారు. కటాకటిగా నడిపించే అభిశప్త జీవనులు నర్సులు. వారి కళ్ళు నవ్వుతున్నా ఆ నవ్వుల మాటున ఎన్నో జాలి కథలూ వెతలూ దోబూచులాడుతుంటాయని అన్నారు. కరోనా విపత్కర సమయంలో నర్సులు సేవలు ఎనలేనివి. ఆసమయంలో నర్సులు అందించిన సేవలు మరువలేనివి, అందుకే ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని జనసేనపార్టీ తరుపున సత్కరించడం గొప్ప అవకాశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.




## రాయవరం గ్రామములోని సమస్యలను వెంటనే



**రాయవరం, (జనస్వరం)** : అన్నమయ్య జిల్లా, టీ సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామంలో జనసేనపార్టీ నాయకులు రా మ శ్రీ ని వా సు లు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయవరం, పించ క్రాస్ మధ్యలో ఉన్న సాయిప్రతాప్ కాలనీలో 20 కుటుంబాల నివాసితులకు వారికి ఇక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారికి సంబంధిత ఇక్కడ స్పీడ్ బ్రేకులు, హెచ్చరిక బోర్డ్, ప్యాసింజర్ల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆర్ టీ సీ బస్ లు ఆపడానికి బస్ స్టాప్ తక్షణమే ఏర్పాట్లు చేయాలని అధికారులు ను అభ్యర్థించడం జరిగింది. వాహనాలు రద్దీగా తిరిగే రహదారిలో 20 రోజుల వ్యవధిలో సుమారు 8 పైన ప్రమాదాలు జరిగాయి. కాలానికి 100 మీటర్ల దూరంలో ఉన్న పి హెచ్ సీ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ద్వారా విచారణ జరిపి ఆ సమస్యలు గుర్తించి సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

## పంట పొలాలను పరిశీలించిన నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు, (జనస్వరం)** : ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, జనసైనికులతో కలిసి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా వరి, వేరుశనగ, పత్తి పంటలకు మరియు ఆక్వా రైతులకు అపారమైన నష్టం వాటిల్లిందని, వెంటనే అధికారులు స్పందించి నష్టాలను అంచనా వేసి, నష్టపరిహారం ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా గత మూడు సంవత్సరాలుగా వచ్చిన వరదల కారణంగా మరియు గతంలో నివార్, ప్రస్తుత అశని తుఫానుల కారణంగా గత మూడు సంవత్సరాల నుండి రైతులు ప్రతి సంవత్సరం నష్టపోతున్నారని, ఇది రైతులను ఆర్థికంగా కోలుకొని దెబ్బతీసిందని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల నుండి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని, ఈ సంవత్సరమైనా దెబ్బతిన్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది.

## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం



**దర్శి, (జనస్వరం)** : దర్శి నియోజకవర్గంలోని వెంకటాచలంపల్లి గ్రామం సమీపంలో చందలూరు కొండమీద నిర్మిస్తున్నటువంటి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గుడి నిర్మాణానికి గాను ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది వరికూటి నాగరాజు 1,00,000/- విరాళాన్ని ప్రకటించి, వెనువెంటనే 25,000/- రూపాయలను గుడి నిర్మాణ కార్యనిర్వాహకులు సత్యంకి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వరికూటి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ డి.ఈ.ఓ బద్దుల లక్ష్మయ్య, గడ్డిపాటి వేణుగోపాల్, పాలడుగు నాగేశ్వరరావు, షేక్. ఇర్షాద్, జడల వెంకటేశ్వర్లు, ఓబులాపురం కొండా, నీలిశెట్టి ప్రభు, పుప్పాల నరేంద్ర, పుప్పాల వెంకట రామయ్య, మారెడ్డి పవన్, శివ పాల్గొనడం జరిగినది. గుడి నిర్మాణానికి వారి వంతుగా విరాళాన్ని అందించినటువంటి వరికూటి నాగరాజుకి గుడి నిర్మాణ కార్య నిర్వాహకులు కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

## గాయపడ్డ జనసైనికుడికి ఆర్థిక సాయం



**అనకాపల్లి (జనస్వరం)** : పాయకరావుపేట మండలం మంగవరం గ్రామానికి చెందిన గాజుల బాలాజీ అనే జనసైనికుడు బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి జనసైనికుడిని పరామర్శించి వైద్యనిమిత్తం ఆర్థికసాయం చేశారు. గెడ్డం బుజ్జి మాట్లాడుతూ గాజుల బాలాజీకి అండగా ఉంటామని అన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు.

# నెల్లూరు సిటీ ప్రజల ఆశీస్సుల కోసం కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టనున్న 'పవనన్న ప్రజాబాట'

- మే 17 నుండి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు తెలుపుతాము
- పవన్ కళ్యాణ్ ను ఎందుకు ముఖ్యమంత్రిగా చేసుకోవాలో తెలుపుతాము
- ''పవనన్న ప్రజాబాట'' కరపత్రాన్ని విడుదల చేసి వివరాలు తెలిపిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు సిటీ, (జనస్వరం) : జనసేన పార్టీనాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక డి.ఆర్.ఉత్తమ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఈ నెల 17 నుండి కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టబోయే పవనన్న ప్రజాబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లాలోని పార్టీ నియోజకవర్గాల ఇన్ ఛార్జ్ లు, నెల్లూరు సిటీ నాయకులు, వీర మహిళలు, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఓ సాధారణ కానిస్టేబుల్ కొడుకుగా పుట్టి సామాన్య మధ్య తరగతి నేపథ్యం కల్గిన తాను చదువుకునే రోజుల నుండి రాజకీయాలపై ఆసక్తితో విద్యార్థి దశ నుండే ప్రజా పోరాటాల్లో భాగమయ్యానని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఎన్.ఎస్.యూ.ఐ కార్యకర్త స్థాయి నుండి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు పని చేసే అవకాశం తనకు లభించిందని గుర్తు చేసారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి బయటికొచ్చిన తాను సేవ్ నెల్లూరు పేరుతో పన్నుల పోటుపై ప్రజా పోరుబాట నిర్వహించి నెల్లూరు నగర ప్రజలకు అండగా నిలవడం జరిగిందన్నారు. ఆ పోరాట పటిమను గుర్తించే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు తన నుండి ఏమీ ఆశించకుండా నిజాయితీగా, నిస్వార్థంతో ఒక సామాన్యుడైన తనకు రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని అన్నారు. బీఫారం ఇచ్చే సమయంలో ఎంతో నమ్మకంతో సీటు ఇస్తున్నాను వినోద్, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకంటూ పవన్ కళ్యాణ్ అన్నారని గుర్తుచేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచిన పవన్ కళ్యాణ్ గారి ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. ఎన్నికలు అయిన తర్వాత జరిగిన సమీక్షలో సైతం రాష్ట్రంలో ఎక్కువగా డబ్బు ప్రవహించిన నియోజకవర్గాలు ఒకటి నాది అయితే రెండోది నీది అని తనతో పవన్ కళ్యాణ్ అన్నారని గుర్తు చేశారు. అంతటి డబ్బు ప్రవాహంలో కూడా తనకు ఐదున్నర వేలకు పైగా ఓట్లు వచ్చాయంటే ఆనాడు పడిన ప్రతి ఓటు పవన్ కళ్యాణ్ గారికే అని అన్నారు. 2019 ఎన్నికలు అయిన నాటి నుండి ఈ మూడేళ్ళలో పార్టీలో తనకు పూర్తి స్వేచ్ఛని ఇచ్చారని, పవన్ కళ్యాణ్ గారి నమ్మకాన్ని రెట్టింపు చేస్తూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని, అనేక సందర్భాల్లో ప్రజలకు అండగా నిలబడ్డామని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారు నెల్లూరుకు వచ్చిన సందర్భంలో "వినోద్.. పోరాడుతాడు.. ప్రశ్నిస్తాడు.. నిలబడాలి ఇలాంటోళ్ళు" అని తనని ఉద్దేశించి అన్నారని, ఎంతో నీతి నిజాయితీ కల్గిన నాయకుని మనసుకు నచ్చేలా ప్రజా సమస్యలపై పోరాడటం గర్వంగా ఉందని తెలిపారు. ఆ పోరాట స్ఫూర్తితోనే ఈ నెల 17న నెల్లూరు సిటీ 3వ డివిజన్ నుండి పవనన్న ప్రజాబాట పేరుతో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యల అధ్యయనం చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు తెలిపి పవన్ కళ్యాణ్ ను ఎందుకు ముఖ్యమంత్రిగా చేసుకోవాలో తెలుపుతామన్నారు. మూడేళ్ళ వైసీపీ పాలనలో నెల్లూరు సిటీలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, కోవిడ్ సమయంలో వ్యాపారస్తులపై బెదిరింపులు, ప్రభుత్వ ఉద్యోగులను, కార్మికులను మోసగించిన వైనం గుర్తుచేస్తామన్నారు. మూడేళ్ళు మంత్రిగా ఉండి కూడా నెల్లూరు సిటీలో ప్రజలకు గుర్తుండేలా కనీసం ఒక్కటంటే ఒక్క పని కూడా చేయని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఏ ముఖం పెట్టుకుని గడప గడపకు తిరుగుతారని, పవనన్న ప్రజాబాటతో ఆ గడప గడప దగ్గరే అనిల్ అసమర్థత తెలియజేస్తామని ఎద్దేవా చేసారు. జిల్లాలో కొందరు అధికారులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని, ప్రతి ఒక్కరి పేరుని వ్రాసుకుంటున్నామని, 2024లో సీఎం అయ్యేది పవన్ కళ్యాణే అని, అధికారంలోకి రాబోయేది తామేనని, ఏ ఒక్క అధికారిని కూడా ఊరికే వదిలిపెట్టమని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్ ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట ఇన్ ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్, జిల్లా నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, ఏటూరి రవి, కారంపూడి కృష్ణారెడ్డి, కాకు మురళీరెడ్డి, మేకల ప్రవీణ్ యాదవ్, ఆమంచర్ల శ్రీకాంత్, జీవన్, హేమంత్ రాయల్, జఫర్, కుక్కు ప్రభాకర్, రేవంత్ వీరమహిళలు షేక్ ఆలియా, శిరీషారెడ్డి, సునంద, కుసుమ, ఝాన్సీ పార్టీ తరఫున పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**అరకు ( జనస్వరం ) :** గిరిజన జాతికి రక్షణ కోసమైన పిసా చట్టాన్ని మరియు 5వ షెడ్యూల్ ఉన్న ప్రకారంగా కాకుండా మైనింగ్ మాఫియా అరికట్టాలని నిమ్మలపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నిమ్మలపాడు కాల్ సెట్ మైనింగ్ ఇష్టం వచ్చినట్టు తీయడం చట్ట విరోధం అని, దీనికి కారకులైన వారిపై పోరాటానికి జనసేన పార్టీ పోరాటానికి వెనుకంజ వెయ్యదని అన్నారు. అలాగే పంచాయతీకి 20శాతం కట్టాలనే నిబంధన, పిసా చట్టానికి వ్యతిరేకంగా ఉన్నా రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులు మీద తమ వైఖరి స్పష్టముగా చెప్పాలని జగన్మోహన్ రెడ్డిని పత్రికాముఖంగా కోరారు. గిరిజనుల చట్టాలకు అవగాహన ఉందో లేదో తెలియడం లేదు. నిజంగా గిరిజనుల మీద ప్రేమ ఉంటే 5వ షెడ్యూల్ ప్రాంతమైన కాల్ సెట్ మైనింగ్ లో జరుగుతున్న అక్రమాన్ని విచారించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

## దళిత మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



**ప్రొద్దుటూరు ( జనస్వరం ) :** పట్టణంలోని అమృతనగర్ చెందిన దళిత మైనర్ బాలిక అత్యాచారం జరిపి గర్భవతి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ డిమాండ్ చేసారు. మాదాసు మురళీ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఎక్కడ మహిళలకు రక్షణ కరువైందన్నారు. అత్యాచారానికి గురై గర్భవతి అయిన దళిత బిడ్డకు న్యాయం చేయాలని ఈ అత్యాచారానికి పాల్పడినవారిని పోలీసులు గుర్తించి వారిపై SC, ST అట్రాసిటి కేసుతో పాటు, ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అమ్మాయికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. భాదిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## సీబీఐ దత్తపుత్రుడుకి పవన్ కళ్యాణ్ గారిపై కామెంట్స్ చేసే అర్హత లేదు : తిరుపతి జనసేన నాయకులు

* సీబీఐ దత్తపుత్రుడు ఒక విమర్శ చేస్తే పది విమర్శలు చేస్తాం
* జగన్ రెడ్డి గతం ఏమిటో ప్రజల ముందుపెడతాం
* సీబీఐ అనుమతి లేనిదే దేశం దాటలేని వాళ్ళా సుద్దులు చెప్పేది
* తిరుపతిలో మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



తిరుపతి, (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న సీబీఐ దత్తపుత్రుడు, ఎ-వన్ నిందితుడు అయిన జగన్ రెడ్డికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత లేదని పార్టీ తిరుపతి నియోజకవర్గం ఇంఛార్జ్ కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. సీబీఐ కోర్టు అనుమతి లేకుండా అంతర్జాతీయ విమానం ఎక్కలేని జైల్ రెడ్డి అయిన జగన్ రెడ్డి కూడా పవన్ కళ్యాణ్ ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలు మీకే చేటని.. మీరు చేసే విమర్శలకు పది రెట్లు ప్రతి విమర్శలు ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. శనివారం మధ్యాహ్నం తిరుపతిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ రాయల్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారిని దత్తపుత్రుడు అని మరోమారు సంబోధించినా.. ఆ ప్రస్తావన చేసినా జగన్ రెడ్డి గుట్టు ప్రజల ముందుపెడతాం. జనసేన పార్టీ అధ్యక్షులు ప్రజలకు మాత్రమే దత్తపుత్రుడు, మరే పార్టీకి కాదు. వైసీపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల కారణంగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు భరోసా నిపేందుకు రూ. 30 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించి, ప్రతి జిల్లాలో తిరుగుతూ ఆ కుటుంబాల యోగ క్షేమాలు తెలుసుకుంటూ, ధైర్యం నింపుతూ అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ గారిపై విమర్శలు చేయడం హేయమైన చర్య. అవినీతి చక్రవర్తి అయిన జగన్ రెడ్డి దేశం దాటి వెళ్లాలంటే సీబీఐ అనుమతి తీసుకోవాలి. నిత్యం ప్రజా క్షేమం కాంక్షించే పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మీకు లేదు. అస్తవ్యస్త పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు. ముఖ్యమంత్రి తమ పార్టీ ఎమ్మెల్యేలను గడప గడపకు వెళ్లమంటే ప్రజలడిగే ప్రశ్నలకు బదులివ్వలేక బయటకు వచ్చిన పది మంది ఎమ్మెల్యేలు కూడా పారిపోయారు. ఇంకొందరు సాకులు చెప్పుకుంటూ కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నారు. గడప గడపకు వెళ్తే జనాగ్రహానికి ఎక్కడ బలైపోవాల్సి వస్తుందోనన్న భయంతోనే వీరు ప్రజలకు ముఖం చాటేస్తున్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు కష్టాల్లో చిక్కుకొంది" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జె.రాజారెడ్డి, బత్తిన మధుబాబు, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మీ ఏరియాలో లేదా మీరు చేసిన ఏదైనా కార్యక్రమాలు జనస్వరం న్యూస్ నందు బాహ్య ప్రపంచానికి తెలియజేయాలి అనుకుంటున్నారా? అయితే మా వాట్సప్ నెంబర్ 9642067900 కు న్యూస్ పంపగలరు.

# సిబిఐ దత్తపుత్రుడు పీఠమెక్కి 36 నెలలు అవుతున్నా 36 కిలోమీటర్లు రోడ్లు వేయలేదు : విశాఖపట్నం జనసేన నాయకులు

* **అప్పులతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారు**
* **ప్రజల్లో పవన్ కళ్యాణ్ గారికి పెరుగుతున్న ఆదరణ చూసి సీఎంకు భయం పట్టుకుంది**
* **అందుకే ఖైదీ నెం.6093 అవాకులు చవాకులు పేలుతున్నారు**
* **జనమే జగన్ కు గుండు గీయించే రోజు దగ్గరల్లోనే ఉంది**
* **విశాఖపట్నం మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు**




విశాఖపట్నం, (జనస్వరం) : ప్రజల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి పెరుగుతున్న ఆదరణకు భయపడే సిబిఐ దత్తపుత్రుడయిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కోన తాతారావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదు కాబట్టే గడప గడపకు ప్రభుత్వం పేరుతో వెళ్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు ఛీకొడుతున్నారని చెప్పారు. నా వెంట్రుక కూడా పీకలేరని ప్రగాల్భాలు పలికిన ముఖ్యమంత్రికి ప్రజలే గుండు గీయించే రోజు దగ్గరల్లోనే ఉందని ఎద్దేవా చేశారు. శనివారం ఉదయం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.శివశంకర్, బొలిశెట్టి సత్యలతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన తాతారావు మాట్లాడుతూ “నేను విన్నాను నేను ఉన్నాను అంటూ ఆ రోజు పాదయాత్ర చేయడం కాదు... దమ్ముంటే ఈ రోజు ప్రజల మధ్యకు రావాలి. కష్టపడి సంపాదించిన సొమ్ముతో పవన్ కళ్యాణ్ గారు కౌలు రైతు కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటుంటే అది చూసి ఓర్వలేక ఖైదీ నెంబర్ 6093 చంచల్ గూడ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. బలవన్మారణాలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాలకు, అత్యాచారాలకు గురవుతున్న ఆడ బిడ్డల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ గారు దత్తపుత్రుడు తప్ప... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలా చంచల్ గూడ జైలుకో, సీబీఐకో దత్తపుత్రుడు కాదు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సింది పోయి వాస్తవాలు మాట్లాడుతున్న ప్రతిపక్షాలు, మీడియా పై ఎదురుదాడులు చేయడం సిగ్గుచేటు.

*** ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు :**

ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే రహదారి వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. మన రాష్ట్రంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయి. గజానికో గుంత, అడుగుకో గొయ్యిలా మారాయి. జగన్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కి 36 నెలలు కావొస్తున్న ఇప్పటి వరకు కూడా 36 కిలోమీటర్ల రోడ్లు కూడా వేయలేకపోయారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అంథకారంలోకి నెట్టారు. జీవో నెంబర్ 217 తీసుకొచ్చి మత్స్యకారుల జీవనభృతిని దెబ్బతీశారు. మత్స్యకార భరోసా పేరిట రూ. 10 వేలు ఇచ్చి, నిత్యావసర వస్తువులు, డీజిల్ ధరలు పెంచి రూ. 30 వేలు వాళ్ల నుంచి లాగేస్తున్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత దూషణలు మానుకొని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని” హితవు పలికారు.

*** వైఎస్ఆర్సీపీ కాదు వైఎస్ఆర్డీపీ అని పేరు మార్చుకోండి : బొలిశెట్టి సత్యనారాయణ**

యువత, శ్రామికులు, రైతులకు ఈ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని, వైఎస్ఆర్సీపీకి బదులు వైఎస్ఆర్డీపీ అని పేరు మార్చుకోవాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ ఎద్దేవా చేశారు. యువజన శ్రామిక రైతు ద్రోహం పార్టీ అని చెప్పాలన్నారు. గడప గడపకు ప్రభుత్వం పేరుతో వెళ్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రజల నుంచి నిరసన సెగలు ఎదురవుతున్నాయన్నారు. ఉద్యోగాల కోసం యువత, సీఆర్పీసీ రద్దు కోసం ఉద్యోగులు నిలదీస్తున్నారన్నారు. చివరకు వాలంటీర్లు కూడా ప్రజలకు వద్దకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఇంకా వైసీపీ రెండేళ్ల పాటు అధికారంలో ఉంటుంది. లోపాలను సరిదిద్దుకొనే ఆలోచనలో ఉన్నట్టు లేదన్నారు. ముద్దులు పెట్టి మోసం చేసి జగన్ రెడ్డిలా అధికారంలోకి రావడం పవన్ కళ్యాణ్ గారికి తెలియదు అన్నారు. పవన్ కళ్యాణ్ గారి దారి రహదారి. ఇప్పటికే కౌలు రైతులు ఎంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారో గుర్తించారు. వారికి సొంత డబ్బును రూ.లక్ష చొప్పున ఇస్తూ ప్రభుత్వానికి బాధ్యత గుర్తు చేస్తున్నారని తెలిపారు. ఈ వార్తను తొక్కిపెట్టాలని ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేసినా ప్రతి గ్రామంలోని రచ్చబండ దగ్గర పవన్ కళ్యాణ్ గారి గురించి చర్చ జరుగుతోందన్నారు. స్వతంత్ర్యం వచ్చాక మొట్టమొదటసారి ఒక నాయకుడు తన సొంత డబ్బులను రైతుల కోసం ఖర్చు చేస్తున్నాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారని తెలిపారు. కౌలు రైతు భరోసా యాత్ర పేరుతో జనసేన పార్టీ జైత్రయాత్ర మొదలైందని, జనసేన ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

*** ఆ హామీలు ఏమైయ్యాయి : టి. శివశంకర్**

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ముఖ్యమంత్రి ఒక పార్టీ నాయకుడిలా మాట్లాడం సిగ్గు చేటని పార్టీ ప్రధాన కార్యదర్శి టి. శివశంకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి భాష సరిదిద్దుకోవాలని, పార్టీకి ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని హితవు పలికారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 95 శాతం హామీలు అమలు చేశామని గొప్పులు చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు... అగ్రిగోల్డ్ బాధితులకు బడ్జెట్ లో కేటాయిస్తామన్న రూ.1500 కోట్లు ఏమయ్యాయి? రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్నారు ఆ హామీ ఏమైంది. సిపిఎస్ రద్దు హామీ ఎటుపోయింది? రైతులకు సున్నా వడ్డీ రుణాలు ఏమయ్యాయి? మత్స్యకారులకు డీజిల్ పై సబ్సిడీ ఇస్తామన్నారు ఆ హామీ ఏమైందని నిలదీశారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టాక, మీకు తెలివొచ్చింది... వారికి నష్టపరిహారం ఇవ్వడం మొదలు పెట్టారన్నారు. మీ నవరత్నాలు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించారని, అతి త్వరలో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు, రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంఛార్జ్ పసుపులేటి ఉషాకిరణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రైల్వేకోడూరు జనసేన నాయకులు

**రైల్వేకోడూరు, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మీరు ఒక్కసారి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని దత్తపుత్రుడు అంటే మేము వందసార్లు మీరు ఎలాంటి పుత్రులో చెబుతాము ముఖ్యమంత్రి. జైలు పుత్రుడు, సిబిఐ పుత్రుడు, కటకటాలపుత్రుడు, అవినీతి పుత్రుడు, అప్పుల పుత్రుడు, దోపిడీ పుత్రుడు, పబ్జీ పుత్రుడు ఇలా మీప్రస్థానాన్ని ప్రజలకు తెలియజేస్తాం. శివ శివాని స్కూల్ నుంచి, 200 గదుల బెంగుళూరు పాలస్ వరకు ప్రతి కథ బుర్ర కథలా ప్రజలకు తెలియజేస్తాం. మీరు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఇంతటి, ఇంతటి అభివృద్ధి అంటే ఎంతటి అని ప్రశ్నిస్తే ఎదురుదాడి చేసి వ్యక్తిగతంగా, వెటకారంగా జవాబు చెబితే అంతకు రెండింతలు బదులు ఇస్తాము. ప్రజలు తిడతారు సంయమనం పాటించండి అని మీరు మీ mla లకు చెబుతున్నారంటే మీ పరిపాలన మీకు అద్దంలో కనపడలేదా? మీరు ఏక్ నెంబర్ ఐతే మీ మంత్రులు దస్ నంబర్ లా ఉన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించిన మీకు దివాల పుత్రుడు అని కూడా బిరుదుయివ్వాలి. ఇప్పటికైనా సొల్లుకబుర్లు, సోదిమాటలు మాని ప్రజల అభివృద్ధి మీద దృష్టి పెట్టండి. త్వరలోనే మీ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ పత్రికా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పగడాల వెంకటేష్, వరికూటి నాగరాజా, పగడాల చంద్రశేఖర్, దాసరి వేరేంద్ర, కొక్కంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అడబిడ్డలకు రక్షణ ఇవ్వలేని అసమర్థత వైసీపీ ప్రభుత్వం - మంగళగిరి జనసేన నాయకులు

మంగళగిరి, (జనస్వరం) : ఈరోజు మంగళగిరి అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఆడ బిడ్డలపై వరుసగా జరుగుతున్న అత్యాచార, హత్యలను అదుపు చేయలేని అసమర్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో జనసేన పార్టీ నిరసన దీక్ష కార్యక్రమం జరిగింది. చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపైన గత మూడు సంవత్సరాల నుంచి వరుసగా అత్యాచారాలు, హత్యలు జరగడం ప్రభుత్వ వైఫల్యమే అని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యత ఆడబిడ్డల మానప్రాణాలకు ఇవ్వడం లేదని ఇకనైనా పటిష్టమైన చర్యలు చేపట్టి మహిళలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పార్టీ వీర మహిళలు మాట్లాడుతూ మహిళల మాన ప్రాణాలను కాపాడలేని ప్రభుత్వం గద్దె దిగిపోవాలని, ముఖ్యమంత్రి గారు నైతిక బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేతకానితనం వల్లే ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు రక్షణ కరువైందని పరిపాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చేనేత విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్,




MTMC కోఆర్డినేటర్ మునగపాటి వెంకట మారుతీరావు, రాష్ట్ర చేనేత కమిటీ ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాస శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు షేక్ కైరల్లా, ఈమని ఎంపిటిసి పసుపులేటి సాయి చైతన్య, పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ నాగేంద్రం, తుమ్మపూడి నరసింహారావు, శెట్టి రామకృష్ణ, కట్టెపోగు వినోద్ కుమార్, సుందరయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సీబీఐ కోర్టు అనుమతితో దావోస్ వెళ్ళే దత్తపుత్రుడు కూడా నీతులు చెబుతున్నాడు - తూర్పుగోదావరి జనసేన నాయకులు

* జగన్ రెడ్డి సీబీఐ దత్తపుత్రుడు అనడానికి ప్రజలందరి దగ్గర ఆధారాలున్నాయి
* చేసిన అభివృద్ధి లేదు.. సంక్షేమం లేదు
* సీబీఐ దత్తపుత్రుడి బినామీ కంపెనీ చేతికి ఇసుక తవ్వకాలు
* జేపీ వెంచర్స్ స్థానంలో 'టర్న్ కీ' ఎందుకొచ్చిందో ప్రజలకు చెప్పాలి
* పవన్ కళ్యాణ్ గారిపై నోరు పారేసుకొంటే జగన్ చరిత్ర శివశివాని పబ్లిక్ స్కూల్ నుంచి బెంగళూరు ప్యాలెస్ వరకూ చెబుతాం
* కాకినాడలో మీడియా సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా జనసేన నేతలు

**తూర్పుగోదావరి, (జనస్వరం) :** జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీ లేకనే ప్రజల నుంచి తప్పించుకోవడానికి పవన్ కళ్యాణ్ గారి మీద విమర్శలు చేస్తున్నారని జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిజంగా అభివృద్ధి, సంక్షేమం ఉంటే మనసులోంచి వివరాలు వచ్చేవని... పేపర్లు చూసి చదవాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని ఉత్తుత్తి పుత్రుడని పిలుస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ గారిని దత్తపుత్రుడు అనడానికి మీ దగ్గర సాక్ష్యాలు లేవనీ, మిమ్మల్ని జైలు పక్షి, సీబీఐ దత్తపుత్రుడు అనడానికి మాత్రం రాష్ట్ర ప్రజలందరి దగ్గర సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఆ సాక్ష్యాలతో మిమ్మల్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే ఏకైక నాయకుడిగా పవన్ కళ్యాణ్ గారు గుర్తింపు పొందారన్నారు. శనివారం మధ్యాహ్నం కాకినాడలో పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణలతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల ఇంచార్జులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ "ఏ ముఖ్యమంత్రి అయినా జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడు ఆ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడుతారు. మన ముఖ్యమంత్రి గారు మాత్రం పనికట్టుకుని రాజకీయ విమర్శలు చేసేందుకే జిల్లాల పర్యటనలు పెట్టుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమీ లేకపోవడంతో మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ గారిపై విమర్శలు చేయడానికి వెచ్చించారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు నిరుద్యోగ భృతి మాదిరి వేట విరామ భృతి ఇవ్వడం ఎప్పటి నుంచో ఆనవాయితీగానే వస్తుంది. ఏ ప్రభుత్వం అయినా దాన్ని చేపట్టాల్సిందే. అదేదో ఆయనే కనిపెట్టిన కార్యక్రమంలా చెప్పుకొంటున్నారు. మైదాన ప్రాంత చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకునే మత్స్యకారుల జీవితాలను నాశనం చేసే జీవో 217 గురించి ఒక్క మాటైనా ముఖ్యమంత్రి మాట్లాడలేదు. ఈ చీకటి జీవో మీద ఊరూవాడా ఉద్యమాలు జరుగుతుంటే పెదవి విప్పలేని పరిస్థితి.

*** జిల్లాకు నాయకర్ పేరు ఎందుకు పెట్టలేదు?**

మల్లాడి సత్యలింగ నాయకర్ గారి గురించి గొప్పగా చెప్పిన ముఖ్యమంత్రి గారు అదే మత్స్యకార సంఘాలు, వెనుకబడిన తరగతుల డిమాండ్ మేరకు జిల్లాకు ఆయన పేరు ఎందుకు పెట్టలేదు. ఆ విషయంలో వారి విన్నపాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ గారి పేరు పెట్టమంటే ఎందుకు స్పందించలేదో కూడా ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. విద్యుత్ ఛార్జీలు పెంచారు. విద్యుత్ ఉద్యోగులకు 13వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని దుస్థితి. ఈ పరిస్థితి రాష్ట్రంలో గతంలో ఎన్నడైనా ఉందా? విద్యుత్ ఉద్యోగులు జీతాల కోసం రోడ్డ మీదకు వస్తున్నారంటే ఎంత అసమర్ధ ప్రభుత్వం రాష్ట్రంలో ఉంది. రాష్ట్రంలో ఇసుక తవ్వకాల్లోనూ ఇష్టారాజ్యంగా అక్రమాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం జేపీ పవర్ వెంచర్స్ సంస్థకు తవ్వకాల బాధ్యత అప్పగిస్తే ఇప్పుడు టర్న్ కీ ఎక్కడి నుంచి వచ్చింది. ఇసుక అమ్మకం రసీదులు రాసి ఇస్తున్నారు. ఎందుకు డిజిటల్ పేమెంట్స్ అనుమతించడంలేదు. ఎందుకు ఆన్లైన్ బిల్లులు ఇవ్వడం లేదు. తమిళనాడుకు చెందిన వారే రీచుల్లో పని చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికీ టర్న్ కి సంబంధం ఏంటి? గతంలో శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కూడా వీరి కార్యకలాపాలకు మొత్తం చెన్నై కేంద్రంగా ఉండేది. ఇప్పుడు అదే చెన్నైకి చెందిన మీ బినామీ సంస్థతో ఇసుక అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు అంతా శ్రీ జగన్ రెడ్డి బినామీ కంపెనీ మాయాజాలం. ఆ ఖాతాలోకి ఈ నగదు మొత్తం జమ అవుతుందని ప్రజలందరికీ అర్ధం అయిపోయింది. రాష్ట్రంలో పరిపాలన చూసి పక్క రాష్ట్రాల వారు నవ్వుకుంటుంటే సమాధానం చెప్పలేని మీరు కౌలు రైతులకు అండగా నిలచిన పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడుతారా? మీరు మాట్లాడితే పవన్ కళ్యాణ్ గారిని దత్తపుత్రుడు అంటున్నారు.. మీ దగ్గర ఆయన దత్తపుత్రుడనడానికి సాక్ష్యాలు లేవు. మీరు జైలు పక్షి అనడానికి, సీబీఐ దత్తపుత్రుడు అనడానికి రాష్ట్ర ప్రజలందరి దగ్గర సాక్ష్యాలు ఉన్నాయి. ఓటు అనే ఆయుధంతో మిమ్మల్ని శిక్షించేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు.

*** జగన్ రెడ్డి అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడే ముఖ్యమంత్రి : పంతం నానాజీ**

పీఏసీ సభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ..



"రాష్ట్రంలో రోడ్లు, కరెంటు కోతలు, రైతుల ఆత్మహత్యలు చూస్తే జగన్ రెడ్డి దౌర్భాగ్యపాలన అర్ధం అవుతుంది. పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో గడపగడపకు వెళ్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలను అడిగితే తెలుస్తుంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి అన్న ముద్రను తప్పించుకోవడానికి పవన్ కళ్యాణ్ గారి మీద అర్ధం పర్ధం లేని విమర్శలు చేస్తున్నారు. మరోసారి శ్రీ పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడితే మీ గత చరిత్ర మొత్తం ఊరూరా వినిపిస్తాం. శివశివానీ స్కూల్ దగ్గర నుంచి మసాబ్ ట్యాంక్ దగ్గర ఇరానీ హోటల్లో బిల్లు కట్టకుండా దౌర్జన్యం చేయడం... బెంగళూరు ప్యాలెస్ వ్యవహారాలు.. చంచల్ గూడ జైల్లో షటిల్ ఆడుకోవడం అన్నీ ప్రజలకు చెబుతాం. అర్ధరాత్రి ఆత్మలతో మీటింగులుపెట్టుకొని వాటితో మాట్లాడే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ముఖ్యమంత్రి హోదాలో దావోస్ సమావేశాలకు వెళ్ళాలి అంటే సీబీఐ కోర్టు నుంచి అనుమతి పొందాల్సి రావడం రాష్ట్రానికి సిగ్గు చేటు. కోర్టు అనుమతితో తిరిగే సీబీఐ దత్త పుత్రుడు కూడా నీతులు చెబుతున్నాడు. 95 శాతం మేనిఫెస్టో అమలు చేశామని చెబుతుంటే జనం నవ్వుకుంటున్నారు. మద్యపాన నిషేధం అన్నారు.. ఎక్కడ? బూమ్ బూమ్ బీర్లు, గోల్డెన్ ఆంధ్ర, స్పెషల్ స్టేటస్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి విచిత్రమైన బ్రాండ్లతో నాటు సారాను సీసాల్లో నింపి అమ్మడమేనా మద్య నిషేధం అంటే. కాపుల సంక్షేమానికి ఇస్తామన్న రూ.2 వేల కోట్లు ఎక్కడ. జనవరి 1న విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్ ఏది? సీపీఎస్ రద్దు ఎక్కడ? వీటన్నింటికీ సీబీఐ దత్తపుత్రుడు బదులు చెప్పాలి.

*** ఇదేనా మత్స్యకారుల మీద ప్రేమ**

రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చున్న ముఖ్యమంత్రిలో చలనం లేదు. పవన్ కళ్యాణ్ గారి భరోసా యాత్ర చూసి భయాందోళన మొదలయ్యింది. మత్స్యకారులకు ఈ ప్రభుత్వం చేసిన అన్యాయాలు మత్స్యకార గ్రామాలకు వెళ్తే తెలుస్తుంది. మహాదాత మల్లాడి సత్యలింగ నాయకర్ గారు దానం చేసిన ఆస్తుల్ని వైసీపీ నాయకులు కబ్జాలు చేస్తున్నారు. ఏకంగా వైసీపీ జిల్లా కార్యాలయం కోసం ఆ భూములు వాడుతున్నారు. కొప్పనాతి కిష్టమ్మ చేయించిన అంతర్వేది నరసింహస్వామి రథాన్ని దగ్గం చేస్తే నేరం ఎవరు చేశారో ఇప్పటికీ తెలియదు. ఇదేనా మత్స్యకారుల మీద ప్రేమ" అని నిలదీశారు.

*** రెండేళ్లలో లక్ష మంది లబ్దిదారులకు అన్యాయం: ముత్తా శశిధర్**

పీఏసీ సభ్యులు శ్రీ ముత్తా శశిధర్ మాట్లాడుతూ "సీబీఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి మత్స్యకార భరోసా సభలో పవన్ కళ్యాణ్ గారి మీద చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం. మత్స్యకార భరోసా కార్యక్రమంలో గడచిన రెండేళ్లలో లక్ష మంది అర్హులైన లబ్దిదారులకు అన్యాయం జరిగింది. డీజిల్ సబ్సిడీలో కూడా మత్స్యకారులకు నష్టమే జరుగుతోంది. ఆయన అధికారంలోకి వచ్చాక అమాంతం పెరిగిన డీజిల్ ధరల గురించి మాట్లాడరు. ప్రమాదవశాత్తు చనిపోయిన మత్స్యకారులకు ఇస్తామన్న రూ. 10 లక్షల పరిహారం ఎగ్గొట్టారు. మత్స్యకారుల సంక్షేమం అంటే ఇదేనా" అని ప్రశ్నించారు.

*** బాదుడే బాదుడు కూడా గడప గడపకు తీసుకెళ్లాలి : పితాని బాలకృష్ణ**

పి.ఏ.సి. సభ్యులు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ "తుపాను తర్వాత జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున రైతుకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. తడిసిన ధాన్యాన్ని కొంటామని చెప్పలేదు. కనీసం పంట నష్టం ఎంత జరిగిందో కూడా చెప్పలేదు. మ్యానిఫెస్టోలో 95 శాతం హామీలు అమలు చేశామని ఇంటింటికీ తిరిగి డబ్బాలు కొట్టమని మాత్రం శెలవిచ్చారు. అదే ఎమ్మెల్యేలతో మీరు చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని కూడా ప్రజల వద్దకు తీసుకువెళ్లమని చెప్పండి. ముమ్మిడివరం నియోజకవర్గంలో రెండు బ్రిడ్జిలు శంకుస్థాపనలు చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వ అభివృద్ధి పనులు పేపర్లలో ప్రకటనలకే పరిమితం" అన్నారు. మీడియా సమావేశంలో పార్టీ నేతలు మేడా గురుదత్ ప్రసాద్, శెట్టిబత్తుల రాజబాబు, సంగిశెట్టి అశోక్, తుమ్మల రామస్వామి, పోలిశెట్టి చంద్రశేఖర్, వై.శ్రీనివాస్, వాసిరెడ్డి శివప్రసాద్, తలాటం సత్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది

గుంటూరు ( జనస్వరం ) : గుంటూరు కలెక్టరేట్ వద్ద ఆడపిల్లల మీద జరిగే హత్యలు, అత్యాచారాలకు నిరసనగా చేపట్టిన గుంటూరు జనసేన నాయకులు. దీక్షను అసిన్ తుఫాన్ ప్రభావం వల్ల రద్దు చేస్తూ త్వరలో కార్యాచరణ చేపడతమని గుంటూరు నగర అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సూదా నాగరాజు, పుల్లంసెట్టి ఉదయ్, కొట్టు రవి, బిందెలా నవీన్, పులిగడ్డ గోపి, నరేంద్ర సింగ్, మహంకాళి



శ్రీనివాస్, sk. రజాక్, డి రామకృష్ణ, ఏ. వెంకట్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జనసేన కార్పొరేటర్

**విశాఖపట్నం, (జనస్వరం) :** 64వ వార్డ్ యారద గ్రామంలో కమ్యూనిటీ హల్ శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తున్న జనసేనపార్టీ కార్పొరేటర్ గోవిందరెడ్డి మార్గం మధ్యలో గంగవరం రోడ్డులో బోలెరో బైక్ ఆక్సిడెంట్ అయ్యి రక్తపుమడుగులో పడివున్న సమ్మిడి రమణ (దిబ్బపాలెం గ్రామస్తుడు) అనే వ్యక్తిని చూసి ఎవరు పట్టించుకోకపోవడంతో కార్పొరేటర్ గోవింద్ రెడ్డి వెంటనే



స్పందించి బాధితుడిని హుటాహుటిన హాస్పిటల్ కి తరలించి, వైద్యులతో చర్చించి వైద్యం చేయమని చెప్పడం జరిగింది. అలాగే పోలీస్ వారికి కూడా ప్రమాదం గురించి సమాచారం ఇవ్వడం జరిగింది.